VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

నెం 1257

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 203

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటువారా		పోస్టుద్వారా
సంవత్సరం ...	28 00	...	30 00
ఆరు మాసాలు ...	14 00	...	15 00
మూడు మాసాలు ...	7 00	...	7.75
ఒక మాసం ...	2.40	...	2.60

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 11 డిసెంబరు 1962 • మంగళవారం | సంచిక 244

పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ప్రత్యక్ష ఎన్నికలు జరపాలి

శాసనసభలో శ్రీమతి అరుట్ల కమలాదేవి డిమాండు

హైదరాబాదు, డిసెంబరు 10

పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపించాలని ప్రగతి శాసనసభ్యురాలు శ్రీమతి అరుట్ల కమలాదేవి నేడు పంచాయతీ సమితుల జిల్లా పరిషత్తుల చట్టం సవరణ బిల్లుపై ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని కోరారు.

చైనా సేనలు సర్వత్ర సెప్టెంబరు 8 స్థానాలకు వెళ్లితేనే చర్చలు

చైనా దండయాత్రవల్ల ఏర్పడ్డపరిస్థితిపై తీర్మానంప్రతిపాదిస్తూ లోక్‌సభలో నెహ్రూప్రకటన

దురాక్రమణతత్వంతో రాజీపడటం అసాధ్యమని కొలంబో సమావేశం గుర్తించవలసిందిగా విజ్ఞప్తి

సమయం వచ్చినప్పుడు సరిహద్దు వివాదాన్ని అంతర్జాతీయ సంస్థకు నివేదించడానికి తాము సిద్ధమేనని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 10

చైనా సైన్యాలు 1962 సెప్టెంబరు 8 కి పూర్వమున్న స్థానాలకు అన్ని రంగాలలోనూ ఉపసంహరించుకొంటే తప్ప భారత - చైనా సరిహద్దు వివాదంపై చైనా ప్రభుత్వంతో భారత ప్రభుత్వం చర్చలు ప్రారంభించ బోదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో పునరుద్ఘాటించారు

"చైనా భారతదేశంపై జరిపిన దండయాత్ర ఫలితంగా ఏర్పడినసరిహద్దు పరిస్థితినిగూర్చి సభవారు చర్చించాలి" అనేతీర్మానాన్ని ప్రధాని నెహ్రూ ప్రవేశపెడుతూ పైవిధంగా ప్రకటించారు.

యుద్ధ విరమణకు భారత ప్రభుత్వం అంగీకరిస్తున్నదా లేదా అని చైనా అడిగిన ప్రశ్నను ప్రస్తావిస్తూ ప్రధాని ఇలా అన్నారు.

"చైనా యుద్ధవిరమణ ప్రకటన తనకు తనే చేసిన ప్రకటన. అయితే యుద్ధ విరమణకు సంబంధించినంతవరకూ, మేము దాన్ని అంగీకరించాము. చైనా, యుద్ధవిరమణ ప్రకటనను అమలుకి విడాకులు దానికి ఆటంకం కలిగించే అన్నది. [illegible] మనం చేస్తే [illegible] యుద్ధాలు తమ సాయుధబలాన్ని [illegible] ప్రదర్శించుకోవడానికి భారతదేశం [illegible] అని చైనా అడిగిన రెండవప్రశ్నకు ప్రధాని నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు.

"ఉభయులూ అంగీకరించే ఒడంబడిక ప్రాతిపదికపై ఉభయ పక్షాల సైన్యాలు ఎడంగా వుండడానికి మేము సుముఖులమే అయితే 1962 సెప్టెంబరు 8 వ తేదీనుండి చైనా భారతభూభాగంపై జరిపిన దురాక్రమణ ఫలితంగా చైనా సైన్యాలు ఆక్రమించుకొన్న ప్రాంతాల నుండి అని వెనక్కి ప్రాతిపదికపైనే అటువంటి ఏర్పాటు సాధ్యం.

1959 నవంబరు 7 న ఉభయ పక్షాల సాక్షాత్తు అధీనరేఖ అని చైనావారు పేర్కొంటున్న దానికీ, వాస్తవపరిస్థితులకూ సంబంధంలేదు. ఈ రేఖకీ మనం అంగీకరించలేమని చైనా అనుకోకూడదు.

మనయంతస్తే పార్లమెంటు అంగీకరిస్తే సరిహద్దును గురించిన వివాదాన్ని, సరిహద్దు విషయమై ఉభయులు వెలిబుచ్చుతున్న కోర్కెలను హేగ్ లోని అంతర్జాతీయ న్యాయస్థానంలాంటి ఒక అంతర్జాతీయ సంస్థ విచారణకు నివేదించడానికి నేను సిద్ధమే. అయితే దురాక్రమణదారులు తాము ఆక్రమించిన భూభాగంనుండి 1962 సెప్టెంబరుకి పూర్వమున్న పరిస్థితిని పునరుద్ధరిస్తేనే ఇలా చేయగలము.

చైనా ప్రభుత్వంపట్టి మనకు మనం నమ్మడానికి వీలులేదు. చైనా సామ్రాజ్యవాదులు తమ సాయుధబలాన్ని ప్రదర్శించుకోవడానికి భారతదేశం [illegible] అని చైనా అడిగిన రెండవప్రశ్నకు ప్రధాని నెహ్రూ ఇలా సమాధానమిచ్చారు.

"అధికారులు సమావేశం కావాలంటే, యుద్ధ విరమణ సైనిక ఉపసంహరణ ఏర్పాట్లనుగురించి వారికి స్పష్టమైన నిర్దిష్టమైన ఆదేశాలు వుండాలి భారత-చైనా ప్రభుత్వాల మధ్య ఒడంబడిక జరిగి వప్పుడే ఇటువంటి ఆదేశాలు వారికి ఇవ్వడానికి వీలవుతుంది ఇవి లేకపోతే అధికారులు పని చేయలేరు.

సాక్షాత్తు అధీన రేఖ ఏమిటో నిర్ణయించాలి ఎందుకంటే, 1959 నవంబరు 7 న సాక్షాత్తు అధీన రేఖ, 1962 సెప్టెంబరు 8 కి పూర్వమున్న రేఖకి 2500 చదరపుమైళ్ళ వ్యత్యాసముంది.

చైనా ప్రస్తుత విధానమూ, సైనిక తత్వంకూడా మారిన్ని ప్రస్తుత సైకిళ్ళు సాగినన్నాళ్ళూ, ఇప్పటి అత్యవసర పరిస్థితి, ప్రమాదమూ వుంటుంది

చివరి దురాక్రమణపై పోరాటం లేక యుద్ధం అయిదు సంవత్సరాలో, ఇంకా అంతకు ఎక్కువ కాలమో సాగవచ్చు"

నవంబరు 14న లోక్ సభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని ప్రధాని నెహ్రూ సభ్యులజ్ఞప్తికి తెస్తూ, "మన ప్రతిజ్ఞకు మనం చేడుకూడా కట్టబడి వున్నాము" అని అన్నారు.

తుది విజయం మనదే

తరువాత శ్రీ నెహ్రూ హిందీ భాషలో మధ్య ఇలా అన్నారు

"ఈ పోరాటంలో మనం విజయం సాధిస్తామనే విశ్వాసం కలుగుతుంది. నేను చిత్తశుద్ధితోనే ఈ మాటలంటున్నాను అయితే మనం విజయం సాధించడానికి మనకు కొన్నాళ్ళాధారపోయేవలసి వుంటుంది అనేక త్యాగాలు చేయవలసి వుంటుంది.

ఏమిజరిగినాసరే చైనా సామ్రాజ్యవాదపు ఎత్తుగడలకు తలవంచమని ఘంటాపథంగా చెప్పవలసి వుంది

సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోనేందుకై భారతదేశం పెట్టిన కనీస షరతులను చైనా నిరాకరించింది ఫలితంగా నేడు ఉభయదేశాలమధ్య ఏకాభిప్రాయము లేదు లేకుండా పోయింది

తమ కృతనిశ్చయం మేమా లోక్ సభ నవంబరు 14 న ఆమోదించిన తీర్మానంలో స్పష్టంగా ప్రకటించింది ఆ విషయంలో ఒక ప్రతిజ్ఞ చేసింది ఆ ప్రతిజ్ఞ నేనుంది దాన్ని మనం పూర్తిగా గౌరవిస్తామనే నా విశ్వాసం

కొలంబో సమావేశం

కొలంబో సమావేశాన్ని గురించి ప్రస్తావిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు

"ఈ దేశాలు మైత్రీభావాన్ని వివాదాన్ని పరిష్కరించడానికీ, కనీసం సంక్షోభాన్నైనా తగ్గించడానికీ ఆదేశాలు సదుద్దేశంతో చేస్తున్న ప్రయత్నాలను గుర్తిస్తున్నాము అయితే దురాక్రమణ, విస్తరణవాదం, సామ్రాజ్యవాదం-వీటితో రాజీ అనేది ఉండకూడదని ఈ దేశాలు గుర్తిస్తాయని నేను ఆశిస్తున్నాను. శాంతియుత పద్ధతుల ద్వారా వివాదాలు పరిష్కరించుకొనడానికి ప్రయత్నాలు జరగాలంటే దురాక్రమణవల్ల పొందిన లాభాలను వదులుకోవలసి వుంటుంది.

దేశాభిమాని విలేకరి అరెస్టు

పాల్ఘాట్, డిసెంబరు 9

కాలికట్ నుండి వెలువడే కమ్యూనిస్టు పార్టీ దిన పత్రిక "దేశాభిమాని" విలేకరి కె. టి. యస్. రాజగోపాలన్ తాంపన్‌ను భారత రక్షణచట్ట నిబంధనల క్రింద నేడు అరెస్టుచేశారు.

పాల్ఘాట్ జిల్లాలో ఇంతకుముందు మొత్తం ముగ్గురు కమ్యూనిస్టులను అరెస్టుచేశారు. అరెస్టయిన మిగతా ఇద్దరిలో [illegible] శాసనసభ్యులు శ్రీ ఇ పి గోపాలన్, మరొకరు పాల్ఘాట్ కమ్యూనిస్టుపార్టీ జిల్లాకమిటీ కార్యదర్శి శ్రీ పి శంకర్.

లడక్‌లో ఇందిరాగాంధీ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

నేడుదయం పౌరకేంద్రసమితి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడకు వెళ్ళి భారతసైన్యాధికారులను సైనికులను మాటిచ్చారు. అక్కడ సైనికులకు ప్రధాని నెహ్రూ, భారత ప్రజల శుభాకాంక్షలందజేశారు.

ఆమెకు జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వంలోని లడక్ వ్యవహారాలమంత్రి జనరల్ బుద్సింగ్, లడక్ డిప్యూటీ కమిషనరు స్వాగతమిచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధీ లేహ్‌లోని సైనిక ఆసుపత్రినికూడా సందర్శించింది



"బ్రూని జాతీయ వాదులు బ్రిటిష్‌పాలనపై తిరుగుబాటు చేశారు" —వార్త.

మాతృదేశ రక్షణకు సైనికశక్తి పెంచుకోవాలి

డెహ్రాడూన్‌లో రాష్ట్రపతి ఉద్బోధ

డెహ్రాడూన్, డిసెంబరు 10

ఉత్తరసరిహద్దులోవున్న చైనానుండి మన దేశాన్ని మహోన్నతమైన హిమాలయ పర్వతాలే రక్షించగల మనలోనాదని అందువేత, చైనాను యెదుర్కొనడానికి మనం మన రక్షణ బలాన్ని పెంపొందించుకోవలసిన అవసరంఉందని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడిక్కడ ఉద్బోధించారు.

డెహ్రాడూన్‌లో భారత సైనిక అకాడెమీ పదమూడవ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ పైవిషయం చెప్పారు.

అంతకు ముందాయన ఈ ఉత్సవ ప్రారంభసూచకంగా యేర్పాటు చేయబడిన యన్.సి.సి విద్యార్థులలో గౌరవ వందనం స్వీకరించారు.

తటస్థ విధానానికే ముప్పుతేగల సమస్య భారత-చైనా తగాదా'

కొలంబో సమావేశంలో శ్రీమతి సిరిమావో ప్రారంభోపన్యాసం

కొలంబో, డిసెంబరు 10

"ఏ మాత్రం అశ్రద్ధచేయడానికి వీలులేనట్టి తీవ్ర సమస్యను నేడు మనం ఎదుర్కొంటున్నాం మనమనుగిడకూ, తటస్థ విధానానికి ప్రమాదకరమయిన సమస్య ఇది" అని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో, కొలంబోలో నేడు ఆరు ఆసియా-ఆఫ్రికా దేశాల సమావేశంలో ప్రారంభోపన్యాసంగావిస్తూ అన్నారు భారత చైనా సరిహద్దు తగాదాను గురించి చర్చించేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశం ఈ వేళ ఉదయం పది గంటలకు ప్రారంభమయింది.

లోగడ కొలంబో రాజ్యాల సమావేశం జరిగిన సెక్రెట్ హౌస్‌లోనే ఈ సమావేశం కూడా జరుగుతుంది

ఈ సమావేశంలో పాల్గొంటున్న విన్న అరుబ్రిబ్లిక్, ఘనా, బర్మా, ఇండోనేషియా, కాంబోడియా, సింహళ దేశాల పతాకాలను అరింటిని సమావేశ మందిరం ముందు ఎగురవేశారు.

సమావేశ మందిరానికి అందరికన్నా ముందు కాంబోడియా రాజ్యాధిపతి సీహనోక్ రాకుమారుడు, సలహాదారులతో సహా వచ్చారు ఆతరువాత నాలుగు నిమిషాలకు బర్మా ప్రధాని నెవిన్, తన ప్రతినిధివర్గం అంతటితోనూ రాయుకున్నారు ఆ తరువాత వరుసగా ఇండోనేషియా విదేశాంగమంత్రి డా॥ సుబాందిరియో, ఘనా ప్రతినిధివర్గ మూ వచ్చారు సరిగ్గా పదింటలు కొడుతూండగా ఐక్య అరబ్బు రిపబ్లిక్ ప్రధాని అలీసాబ్రి తన ప్రతినిధి వర్గంతో వచ్చారు ఆ వెంటనే సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో వచ్చారు

సమావేశం ప్రారంభ కార్యక్రమానికి వివిధ దేశాల దౌత్య ప్రతినిధులను కూడా ఆహ్వానించారు.

ప్రపంచం నలుమూలలనుండి పత్రికా విలేకరులు, టెలివిజన్ కెమెరాలతో సహా వచ్చారు.

సమావేశ ప్రారంభ కార్యక్రమం పూర్తికాగానే ప్రత్యేక ఆహ్వానితులూ, పత్రికలవారూ వెళ్ళిపోయారు

అసలు సమావేశం జనాంతికంగా జరుగుతుంది.

తాటస్థ్యానికీ, మానవజాతి భవిష్యత్తుకీ సంబంధం

శ్రీమతి సిరిమావో బండారునాయకే తన ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు.

మానవజాతి భవిష్యత్తూ, తటస్థ విధానమూ విడదీయరానివిధంగా ముడిపడి ఉన్నాయి. తాటస్థ్య విధానంబలపడడానికి గతంలో కొలంబోలో జరిగిన వివిధ సమావేశాలూ దోహదం కూర్చాయి అటువంటి కొలంబోలోనే ఇప్పుడీ సమావేశం కూడా జరగడం సముచితం

ఇప్పుడుత్పన్నమైన సమస్య ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు చేపట్టకోసం పోరాడుచున్నాయో ఆ మూలసూత్రాలకే ప్రమాదం కల్గిస్తుంది

తటస్థ విధానమూ, ఆసియా-ఆఫ్రికా దేశాల సంఘీభావమూ ఇంతవరకు ఎప్పుడూ ఎదుర్కొనని పెద్ద సవాలు భారత - చైనా సరిహద్దు పోరాటం. రెండు ఆసియా మహారాజ్యాలు పాయుధ పోరాటం సాగించడం చూచే చారిత్రకమైన మనకు తొలిసారిగా ప్రాప్తించింది విశ్వంఖల జాతీయత, విస్తరణవాదాలు పశ్చిమ రాజ్యాలను రెండు ప్రపంచ యుద్ధాల్లో సర్వనాశనస్థితికి తేవడం మనం చూచాం చరిత్ర కల్పిత ఈ గుణపాఠాన్ని ఆసియా, ఆఫ్రికా దేశాలు గుర్తిస్తాయని ఆశించాము మన మధ్యకు యుద్ధాన్ని తెచ్చిపెట్టగల పరిస్థితిని ఏర్పడనీయక, అదిరాల ఘోరమైన పరిణామం కలుగుతుంది అనిశ్రీమతిసిరిమావో అన్నారు.

ఘనా ప్రతిపాదన

ఘనా ప్రతినిధి ప్రసంగిస్తూ భారత, చైనా దేశాలు రెండూ యుద్ధ విరమణకూ, ఉభయ సైన్యాల మధ్య నిష్పక్షపాత మండలాన్ని ఏర్పరచడానికి అంగీకరించాలని సూచించారు. ఉభయ దేశాలప్రతినిధులూ సమావేశమై నిష్పక్షపాత మండలాన్ని నిర్ణయించాలన్నారు ఆ పని వారు చేయలేకపోతే, ఈ సమావేశం ఆ ప్రాంతాన్ని నిర్ణయించి, తమ ఆమోదానికి ప్రతిపాదించేందుకు ఉభయ దేశాలూ అంగీకరించాలని ఘనా ప్రతినిధి సూచించారు

కొలంబో సమావేశంలో పాల్గొంటున్న ప్రతినిధులలో, ఇలాస్పష్టమయిన ఒక ప్రతిపాదన చేసింది ఘనా ప్రతినిధే.

భారత-చైనా ప్రభుత్వాలు ముఖాముఖి సమావేశం కావలిసేందుకు అనుకూల వాతావరణం కలిగించడమే ఈ సమావేశ లక్ష్యమని ఈయన్నా, తిక్కిన ప్రతినిధులందరూ తమ తొలి ప్రసంగాలలో అన్నారు.

నెవిన్ దృక్పథం

బర్మా ప్రధాని జనరల్ నెవిన్ ప్రసంగిస్తూ, ఈ తగాదాకు శాంతియుత పరిష్కారం భారత, చైనా దేశాలపైన మాత్రమే ఆధారపడి ఉన్నదన్నారు. అందువేత ఈ సమావేశం అసలు సమస్య జోలికిపోకుండా భారత చైనాల మధ్య సాయుధ సంఘర్షణను నిలిపివేసేందుకు కృషి చేయాలన్నారు. నిర్దిష్టమైన ప్రతిపాదనలేవీ తాను చేయదలచుకోలేదనీ, తగాదాను అంతం చేయడానికి ఉభయులకూ ఆమోదకరమయిన ప్రాతిపదికను రూపొందించేందుకు ఈ సమావేశంలో కృషి చేయాలనీ అన్నారు.

ప్రమాదంగురించి ఉభయులకూ హెచ్చరించాలని సిహనోక్

కాంబోడియా రాజ్యాధిపతి సిహనోక్

(మిగతా 2 వ పేజీలో)

'భారతదేశానికిది ఒక బెదరింపు'

'కొలంబో సమావేశానికి ఒక రకమైన తుది హెచ్చరిక' అని భారత విదేశాంగప్రతినిధి వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 9

శాంతి ప్రతిపాదనలని పిలువబడే చైనాప్రతిపాదనలను భారతదేశం నిరాకరించినందుకు నేడు చైనాచేసిన ప్రకటన ఒకరకంగా భారతదేశం మీద ప్రచ్ఛన్నమైన బెదిరింపేనని, కొలంబో సమావేశంలో పాల్గొంటున్నవారికి ఒక రకమైన తుది హెచ్చరికవంటిదనీ భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడిక్కడ వ్యాఖ్యానించారు

ఆసియా-ఆఫ్రికా మిత్ర రాజ్యాలు సమావేశం అవడానికి ముందు చైనా ఇటువంటి ప్రకటన చేయటం విచారకరమని ఈ ప్రతినిధి అన్నారు.

భారత విదేశాంగశాఖ ప్రతినిధి ఇలా అన్నారు

"చైనా విదేశాంగశాఖ ప్రతినిధి చేసిన ఈ ప్రకటనను నేటి ఉదయం పెకింగ్ రేడియో ప్రసారం చేసింది అది ఇప్పుడిక్కడ అందింది ఇందులో కొన్ని మాటలున్నాయి. దీనిని పరిశీలించవలసిన విధంగా పరిశీలించడం జరుగుతుంది

1959 నవంబరు 7 వ తేదీన సాక్షాత్తు అధీనంలోవున్న ప్రాంతంగురించి తమ నిర్వచనం ప్రాతిపదికగా చేసిన మూడు అంశాల ప్రతిపాదనను తప్ప, యింకా ఏ యితర ప్రతిపాదనను చైనా ప్రభుత్వం పరిశీలించబోదని ఈ ప్రకటనను బట్టి అర్థమవుతూంది.

తమ ప్రతిపాదనలు వివరించడంగాని, లేదా అందుపై వాదనలు చెప్పడం కాని చేయక, తాము చెప్పిన మరితులు మీద కేవలం తిరస్కారం సంభవించడం జరుగుతాయని చెప్పడం భారతదేశాన్ని ప్రచ్ఛన్నంగా బెదిరించడం మీద మరేమీ కాదు కేవలం కొలంబోలో జరుగనున్న ఆసియా - ఆఫ్రికా మిత్రదేశాల సమావేశానికి ముందు ఇటువంటి ప్రకటనను చేయడం మరి విచారకరం ఈ సమావేశంలో పాల్గొన్నవారంతా ఒకరకంగా తుది హెచ్చరికవంటిది"

అటవల తేజ్‌పూర్ వెళ్ళినప్పుడు ప్రధాని నెహ్రూ, రక్షణమంత్రి చావన్ ఒక కందకంలోని జవానులతో సంభాషిస్తున్న దృశ్యం

మీ కాపీలను రిజర్వు చేసుకొనండి!

విశాలాంధ్ర డైరీలు

ముచ్చటైన ప్లాస్టిక్ కవరులో, అందమైన పోకెట్ మరియు టేబుల్ సైజుల్లో వివిధ సమాచారములతో

టేబుల్ డైరీ	రు. 2-50 న. పై
పోకెట్ డైరీ	రు. 1-25 న. పై

నాణ్యతవలనూ సొమ్ము అడ్వాన్సులేనంటండి. కాపీలకు ఆర్డరు పంపిస్తూ అడ్వాన్సు లేని ఆర్డర్లు అంగీకరించబడవు.

ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం

మాచవరం (పోస్టు) .: విజయవాడ-4

అధికోత్పత్తిచేయండి: మీఅవసరాలను తగ్గించుకొనండి

విశాలాంధ్ర

శాంతి స్థాపనకు కొలంబో చర్చలు

భారత - చైనాలు రెండూ స్నేహపూర్వక సమావేశం జరిపి, పరస్పర విశ్వాసంతో సత్ఫలితం తలగే చర్చలు ప్రారంభించి, పరిహద్దు వివాదంపై ఒక బచ్చితమైన ఒప్పందానికి వచ్చేలా శాంతియుత పరిష్కారమార్గం కనుక్కోవాలన్న అభిలాషతో తటస్థ రాజ్యాలైన సింహళం, కాంబోడియా, ఘనా, ఇండోనేషియా, ఐక్య అరబ్ రిపబ్లిక్కుల ప్రతినిధులు కొలంబోలో చర్చలు ప్రారంభించారు.

భారత-చైనా వివాదం తీవ్రమైన నాటినుంచి శాంతియుత పరిష్కారం కోసం ఈ ఆరురాజ్యాల అధినేతలూ వెల్లడిస్తున్న ఆవేదనా, చేస్తున్న కృషీ ప్రశంసనీయం.

వీరి ప్రయత్నం ఫలించి గౌరవప్రదమైన పరిష్కారం కుదిరితే భారతదేశం ఎంతో హర్షిస్తుందనడంలో సందేహం లేదు.

కాని, ఒకప్రక్క ఈ ఆరు రాజ్యాల సమావేశం ప్రారంభం కాబోతుండగా, ఇంకోపక్క భారత దేశాన్ని బెదరిస్తూ చైనా విదేశాంగశాఖ ప్రకటన చేయడం ఆశ్చర్యకరంగా వున్నది

యుద్ధవిరమణకూ, 1959 నవంబరు ఏడు నాడు, పాతికు అధీనంలోవున్న ప్రాంతాలకూ, విస్తైనికీకరణాది విషయాలపై ఉభయ పక్షాల అధికారుల సమావేశానికి భారత ప్రభుత్వం అంగీకరిస్తుందో, లేదో "కట్టె, కొటె, తెచ్చె" అన్నట్టు మూడుముక్కల్లో మాటగా జవాబు చెప్పమని చైనా బెదరిస్తోంది

ఇవన్నీ చూస్తే, కాబట్టిన కుందేలుకు మూడుకాళ్ళని చైనా మొండికేస్తున్నట్టే కన్పడుతుంది.

భారతదేశంమీద చేసిన దురాక్రమణ, ఆ తరువాత అకస్మాత్తుగా చేసిన ఏకపక్ష నిర్ణయం ఎంత విచిత్రంగా ఉన్నవే, ఇప్పుడు - అందులో అరు తటస్థ రాజ్యాలు కొలంబోలో సమావేశమై శాంతియుత పరిష్కారంకోసం మార్గం అన్వేషిస్తున్నప్పుడు - చేసిన ప్రకటనకూడా అంతే విచిత్రంగా ఉన్నది.

చైనా యుద్ధాన్ని విరమించింది. యుద్ధఖైదీలను వదలిపెడుతోంది. ఆక్రమిత ప్రాంతాలనుండి వెనక్కు వెళుతోంది అన్నిచేస్తూ "1959 నవంబరు 7" అనే దానికి భారతదేశాన్ని తల వూపమంటోంది అందుకు ఊఁ కొడితే ఆచరణలో సెప్టెంబరు 8 కన్నా వెనక్కి పోవడమే దానిఅర్థమంటోంది అమాటమాటిగా ఒప్పుకోమంటే పసేమిరా అంటోంది.

యుద్ధం మానేసి సంధి చేసుకోవాలనే పదుద్దేశం వుంటే ఈ భేషజాలూ, మాటపట్టింపులూ ఎందుకో అర్థంకాకుండా వుంది.

"సరిహద్దు సమస్యకు సంబంధించిన విషయాలను ఓపికతో పరిశీలించుకోవడం, పరస్పరం అవగాహన చేసుకోవడం, పరస్పరం సహకారభావం ప్రదర్శించడం,పరస్పరం అమోదయోగ్యమైన పరిష్కార సాధనకు అవసరం" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక 'ప్రావ్దా' సలహా యిచ్చింది.

"చైనా - భారతదేశాల మధ్య పోరాటం అసంబద్ధమూ, అర్థరహితమూ. ప్రపంచరంగంలో తటస్థ దేశాలనేవి ఉండడం శాంతియుత సహజీవనం కోసం సాగుతున్న పోరాటానికి సహాయకారి భారత - చైనాలమధ్య సాయుధ పోరాటం ఇటువంటి తటస్థ దేశాలకు పెద్ద దెబ్బ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, శాంతి స్థాపకనుకూలంగానూ సాగుతున్న పోరాటంపై ఇది చెడు ప్రభావం ప్రసరింపజేస్తుంది. మితవాదంవైపు భారత పాలకవర్గాల మొగును ఇదిమరింత తీవ్రతరం చేస్తుంది" అని ఇటలీ కమ్యూనిస్టుపార్టి నాయకుడు టోగియాటి, చైనా కమ్యూనిస్టుపార్టిని ఎంతో దూరదృష్టితో హెచ్చరించారు

"భారతదేశంతో చైనా ప్రారంభించిన తగాదా శాంతికిగాని, కమ్యూనిజం ప్రతిష్ఠకుగాని దోహదకరంకాదు" అని జెకోస్లోవేకియా రిపబ్లిక్ అధ్యక్షులూ, జెక్ కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి ఐస నొవోట్నీ హితబోధ చేశారు.

ఇలా మిత్రులూ, అప్తులూ, శ్రేయోభిలాషులూ, శాంతిప్రియులూ ఎవరెన్ని సలహాలు చెబుతున్నా చైనా పెడచెవిని పెట్టడం శోచనీయం

కొలంబోలో సమావేశమవుతున్న ఆరు తటస్థ రాజ్యాల ప్రతినిధులూ వీటిని గమనించి, భారత ప్రతిపాదనల్లోని సామంజస్యాని హర్షిస్తారని, చైనా తన ధోరణి మార్చుకుని, ఓపికతో శాంతి ప్రయత్నాలు కొనసాగించేలా తమ పలుకుబడినంతా ఉపయోగిస్తారని, తద్వారా ఆఫ్రో - ఏషియా దేశాలమధ్య సత్సంబంధాలను పునఃస్థాపిస్తారనీ ఆశిస్తున్నాం.

సైనిక శిక్షణకు వెళ్ళే మరో యిద్దరు కార్మికులకు వీడ్కోలు

ప్రాగా ఫ్యాక్టరీలో

సికింద్రాబాద్, డిసెంబరు 7

ప్రాగా ఫ్యాక్టరీ కార్మికులు శ్రీయుతులు ఆర్. రాజు, సి. జగదీష్‌బాబు గార్లను మాడాగి ఫీరం పేల్చడం, సిగ్నలింగ్ పరులలో విశాఖపట్టణంలో సైనిక శిక్షణ పొందడానికి ప్రభుత్వం నుండి వచ్చిన పిలుపును పురస్కరించుకొని నిన్న సాయంత్రం ఫ్యాక్టరీ ఆవరణలో వీడ్కోలు సభ జరిగింది ప్రాగాటూల్స్ ఫ్యాక్టరీమే కేజింగ్ డైరక్టరు రక్షణవర్గాల సమన్వయ కమిటీ అధ్యక్షుడూ అయిన శ్రీ ఎ. యం. శేట్లూర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆ ఇద్దరూ ఒక పవిత్రమైన కార్యంపైవెడుతున్నారని, వారికి తోటి కార్మికులూ త్రిమద్దతు కలదని చెప్పారన్నారు. ఆయన ఆ యిద్దరికీ అభినందించారు. కమిటీ సభ్యులు శ్రీ రహిముద్దీన్ కూడా ప్రసంగించారు.

సభకు ప్రచార సబ్‌కమిటీ అధ్యక్షులు శ్రీ కె. పి. కె. నాయర్ అధ్యక్షత వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ యిద్దరు కార్మికులు 1959 నుండి పరిపాద్దురక్షణలో శిక్షణ పొందుతున్నారని, దేశరక్షణకు వచ్చిన పిలుపుకు వెంటనే తమ సంసిద్ధతను ప్రకటించారని తెలియజేశారు. ఫ్యాక్టరీ కార్మికులు పిస్సీ, హాబీబ అలీలు ఈ సమావేశాన్ని పురస్కరించుకొని పాటలు ప్రాడారు

గత నవంబరు 19 న ఇదే ఫ్యాక్టరీకి చెందిన ఇద్దరు కార్మికులు కూడా సైన్యంలోకి వెళ్ళబోయే సందర్భంగా ఇలాంటి వీడ్కోలుఉత్సవం ఏర్పాటు చేయబడిన విషయం పాఠకులకు తెలిసిందే.

సైనికులకు సహాయపడాలని శ్రీ సంజీవయ్య

హాంగాంగ్, డిసెంబరు 9

భారతదేశ భూభాగంలో ప్రతి అంగుళంనుండి దురాక్రమణదారులను బాలీ చేయించేవరకూ శక్తివంచన లేకుండా కృషిచేస్తామని అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య ఇక్కడ్డా బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈ విశాలదేశంలో ప్రతివారూ సన్నద్ధులై ఉండాలన్న పిలుపునకు స్పందించి దానికి సైనికులకు అన్నిరకాల సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

భారతదేశంపై చైనా సాగించిన దురాక్రమణ ముందుగా ఆలోచించి చేసినదీ, నిష్కారణంగా చేసినదీనని ఆయన అన్నారు

యావత్తు దేశమూ ఆస్థాన పక్షులవెళ్ళనున్నదనీ, భయాందోళనలు చెందవలసిన పనిలేదనీ ఆయన వారికి హామీ యిచ్చారు.

పాకిస్తాన్ వైఖరిపై హిందూమహాసభ నాయకుని ఆగ్రహ

భోపాల్, డిసెంబరు 9

కాశ్మీరు సమస్యపై భారత దేశంతో జరుపబోవు సంభాషణల్లో పాకిస్తాన్ హేతుబద్ధ వైఖరి కలలంబిస్తుందని తాను ఆశిస్తున్నట్లుగా, హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ వి. వి. కేశపాండే పత్రికా గోష్ఠిలో ప్రకటించారు. ఆ ప్రకటనలో ఇంకా ఈ విధంగా వుంది:

భారత పాకిస్తాన్ దేశాల భద్రత, సమైక్యత సంరక్షించబడే విధంగా గౌరవప్రదమైన రాతికి పాకిస్తాన్ వస్తుందనే ఆశను ఆయన వెలిబుచ్చారు.

అయితే ఈ సమస్యలో మన భూగాగంలో ఏ విధమైన మార్పుకూడా ఉండాలనీ, అట్టి మార్పు రక్షణ ఇర్యలకు నష్టం తెస్తుందనీ ఆయన భారత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

పాకిస్తాన్ మంచితనాన్ని కొనుక్కోవడానికై భారత భూభాగాన్ని కొంత ఇచ్చి రాతికడదం చెల్లుబడానికి వీల్లేని న్యాయం అవుతుంది.

పెకింగ్‌లోని భారతీయ కుటుంబాలతరలింపు

హాంకాంగ్, డిసెంబరు 9

పెకింగ్‌లోని భారతీయ కుటుంబాలు అభిజిట్టు పెకింగ్ నుండి రైలుపై వెడిక్కడకు వచ్చారు. ఈ జట్టులో 9 మంది పిల్లలు, 10 మంది పెద్దలు ఉన్నారు వీరు భారతదేశానికి వెళ్ళటానికి ముందు కొద్దిరోజులు యిక్కడ గడుపుతారు.

వ్యర్థసంపాదకీయాలూ వ్యాఖ్యలూ

కేంద్ర హోమ్‌మంత్రి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

భారతదేశ ప్రస్తుత పరిస్థితులు గురించి దేశంలోనూ, విదేశాలలోనూ దురభిప్రాయాలను కల్గించే నిరుపయోగకరమైన సంపాదకీయాలను, వ్యాఖ్యలను అరికట్టడం ఎల్లవారికీ అని కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అఖిలభారత పత్రికా సంపాదకుల సమావేశంలో కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి అన్నారు చైనా దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన కష్టపరిస్థితుల్లో సంపాదకులు తమ సంపాదకీయాలను వ్యాఖ్యలను ప్రాయడంలో ఇంకా ఎక్కువ జాగ్రత్త, అదుపు చూపాలని ఆయన అన్నారు. కష్టపరిస్థితి లేమిటో తక్షణ కర్తవ్యం ఏమిటో పరిశీలించాలిగాని, శాంతి కాలంలో చేసే విమర్శలవంటి విమర్శలకు యిప్పుడు తావు యివ్వరాదని అన్నారు. ఆ పాత పద్ధతిని వదలివేయాలన్నారు.

మనపైనికసన్నాహాలనుంచి, పౌర రక్షణనుగురించి కొన్ని పత్రికలు ప్రచురించిన అపోహలు కలగజేసున్నాయి ప్రజల్లో ఈ అభిప్రాయాలు వ్యాపించితే, దేశరక్షణ కృషిపట్ల ప్రజలు మాపుతున్న ఉత్సాహం పన్నగిల్లుతుంది.

అయితే, పత్రికలపై ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలనుంచిందబూనుకోలేదు అటి స్వేచ్ఛను అరికట్టాలనికూడా మా ఉద్దేశం కాదు కాని ఇక్కడ పరిస్థితినిగూర్చి గళంలోను, విదేశాల్లోను పూర్తి అపోహలు కలిగేసే సంపాదకీయాలు, వ్యాసాలు ప్రచురణను అరికట్టే మార్గ మేమి?

విదేశాల్లో పత్రికలకు ఎంతో స్వేచ్ఛ వుందో చూడవలసి ఈ పత్రికలు అంటున్నాయి. భారతదేశంలోని పత్రికా స్వాతంత్ర్యాన్ని ఎవ్వరూ అరికట్టలేదు కాని కేటి నిర్మాణము చేసి కేటిని పత్రికలతో గూడా కలుపుకుని, నిర్మాణం, జాగ్రత్త ప్రదర్శించడం అవసరం.

విదేశాల్లో పాఠకులు, రచయితలు స్వాయత్తుడు దేశంలోనున్నా చాలా ఎక్కువ అప్రమత్త ప్రజాభిప్రాయం బాగా అభివృద్ధి చెందింది. భారతదేశంలో అక్షరాస్యత చాలా పరిమితంగా వున్నందువల్ల ఇక్కడి పరిస్థితులు చేబట్టి విదేశాల్లోనున్నా ఇక్కడి పత్రికలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

మాస్కోలో టిటో

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ (ఎడమవైపు) యుగోస్లావియా అధ్యక్షుడు టిటో (కుడివైపు) మాస్కోలో వివిధ దేశాల రాయబారులతో కరదాలనం చేస్తున్న దృశ్యం

రష్యా - యుగోస్లావియా మైత్రి పెంపుదల

తమ లక్ష్యమని టిటో

మాస్కో, డిసెంబరు 9

సోవియట్ నాయకులతో తాను జరిపిన సంభాషణలలో "సంపూర్ణపరస్పర అంగీకారం" జరుగుతుందని, యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఈ రోజు వోల్గాగ్రాడ్‌లో, తనకిచ్చిన స్వాగతానికి కృతజ్ఞత తెలుపుతూ అన్నారు. టిటో పరివారంతో నేడు వోల్గాగ్రాడ్(మాజీ పటిస్టాలిన్‌గ్రాడ్) వెళ్ళారు

టిటో ఇంకా ఇలా అన్నారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది:

"మన ఉభయదేశాల మధ్య స్నేహాన్ని పటిష్టం చేసి, ఇకముందు ఎటువంటి అభిప్రాయభేదాలూ కలుగకుండా ఉండేలా చేయడానికి మేము వచ్చాము.

"ఈ వీరుల నగరం యుగోస్లావియా ప్రజల మనసుల్లో ఎప్పుడూ ఉంటుంది. ఉమ్మడి శత్రువయిన ఫాసిజం జర్మనీని ప్రతిఘటించి మన ఉభయ దేశాలవారూ కలిసి పెత్తుకొన్నారు."

భారత స్వాతంత్ర్య సంరక్షణే మన లక్ష్యం

కృష్ణలంక బహిరంగసభలో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగం

విజయవాడ, డిసెంబరు 10

మన జాతీయోద్యమ మనం నిలబడి, సహకారం ఎక్కడనుండి వచ్చినా తీసుకుంటూ, మన దేశ ప్రతిష్ఠనూ - స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటమూ? లేక అభివృద్ధి నిరోధకులు చెబుతున్నట్లు, మన దేశ స్వాతంత్ర్యాన్ని తాట్టుపెట్టి సామ్రాజ్యవాదులకు పాదాక్రాంతం కావటమూ? ఇదే మన ముందున్న ప్రధానసమస్యఅని, విశాలాంధ్ర ప్రధాన సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు నిన్న రాత్రి యిబ్రహీంపట్నంలోని జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

29 వ వార్డుకమిటీ ఆధ్వర్యాన వైజాగ్ దురాక్రమణను నిరసించటానికి జరిగిన యీ బహిరంగసభకు యువనిపుణ కార్మికుల శ్రీ చలపాన అంబటర్నెంగారు అధ్యక్షత వహించారు.

వార్డుకమిటీ కార్యదర్శి శ్రీ పి. హెచ్. తిరుమలరావు సభికులకు స్వాగతంచెప్పి, సభ ఏర్పాటు ఉద్దేశాలను తెలియజేశారు.

అధ్యక్షులు శ్రీ కెంకటరత్నంగారు ప్రసంగిస్తూ ఒక కమ్యూనిస్టుగా భారతదేశంపై దురాక్రమణ చేసిందని కాదనలేం కాని ఇక్కడ పరిస్థితినిగూర్చి గళంలోను, విదేశాల్లోను పూర్తి అపోహలు కలిగేసే సంపాదకీయాలు, వ్యాసాలు ప్రచురణను అరికట్టే మార్గ మేమి?

విదేశాల్లో పత్రికలకు ఎంతో స్వేచ్ఛ వుందో చూడవలసి ఈ పత్రికలు అంటున్నాయి. భారతదేశంలోని పత్రికా స్వాతంత్ర్యాన్ని ఎవ్వరూ అరికట్టలేదు కాని కేటి నిర్మాణము చేసి కేటిని పత్రికలతో గూడా కలుపుకుని, నిర్మాణం, జాగ్రత్త ప్రదర్శించడం అవసరం.

విదేశాల్లో పాఠకులు, రచయితలు స్వాయత్తుడు దేశంలోనున్నా చాలా ఎక్కువ అప్రమత్త ప్రజాభిప్రాయం బాగా అభివృద్ధి చెందింది. భారతదేశంలో అక్షరాస్యత చాలా పరిమితంగా వున్నందువల్ల ఇక్కడి పరిస్థితులు చేబట్టి విదేశాల్లోనున్నా ఇక్కడి పత్రికలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

చైనా కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు మూలసూత్రాలకు, కమ్యూనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఎలా వ్యవహరిస్తున్నదీ సోదాహరణంగా వివరించారు. భారత కమ్యూనిస్టుపార్టీ గత మూడు సంవత్సరాలుగా సరిహద్దు భద్రతపై అవలంబిస్తున్న వైఖరిని తెలియజేశారు.

ప్రస్తుత పరిస్థితులలో దేశరక్షణకు అందరూ ఐక్యంకావాలని కోరారు. మన జాతీయోద్యమ మనం నిలబడి, సహకారం ఎక్కడనుండివచ్చినా తీసుకుంటూ మన దేశ ప్రతిష్ఠను, స్వాతంత్ర్యాన్నీ కాపాడుకోవాలనీ, అందుకు ప్రయత్నం చేస్తున్న నెహ్రూ ప్రభుత్వాన్ని కమ్యూనిస్టుపార్టీ బలపరుస్తుందనీ అన్నారు. "కాని అభివృద్ధి నిరోధకులైన స్వతంత్రపార్టీ, జనసంఘం, ప్రజాసోషలిస్టు పార్టీలు, కాంగ్రెస్‌లోని కొంతమంది నాయకులు, ప్రపంచంలో మనకు మేము ప్రతిష్ఠలు తెచ్చిన శాంతి విధానానికీ, తటస్థ విధానానికీ వ్యతిరేకిస్తూ సామ్రాజ్యవాదులకు చెరిపోవాలని ప్రచారం చేస్తున్నారు వారే భారత కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలనీ, నాశనం చేయాలనీ కూడా ప్రచారం చేస్తున్నారు, నెహ్రూ విధానాలను, నెహ్రూ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు మీ వాదన కనుక దేశం సామ్రాజ్య వాదులకు పాదాక్రాంతం కావటమే" అన్నారు ఆతర్వాత సోవియట్ దేశాలు భారతదేశానికి చేస్తున్న సహాయాన్ని వివరించారు.

దేశసమైక్యతకు, రక్షణకు అందరూ కృషిచేయాల్సిన యీ సమయంలో, కమ్యూనిస్టు నాయకుల్ని అరెస్టు చేయటం దేశరక్షణకృషికి ఉపయోగపడదన్నారు. యుద్ధాన్ని అవకాశంగా తీసుకుని ధరలు పెంచేవారిని అదుపులో పెట్టాలనీ, ఆహారోత్పత్తికి కృషి చేసే రైతాంగానికి, కార్మికులకు ప్రోత్సాహం యివ్వాలని చెప్పారు.

పరిహద్దు సమస్య గౌరవ ప్రదంగా, మన ప్రతిష్ఠకు భంగం కాని విధంగా సంప్రతింపుల ద్వారా పరిష్కారమైతే మంచిదే అలా జరిగినా, జరక్కపోయినా దేశరక్షణకు సర్వస్వన్నిద్ధం కావాలని చెప్పారు

తర్వాత పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. కెంకటేశ్వరరావుగారు ప్రసంగిస్తూ, దేశరక్షణకు కార్మికులు, కష్టజీవులు ఎక్కడ త్యాగం చేశారనీ, ఆంధ్రదేశంలోని ధనవంతులు తమవంతు త్యాగం చేయటంలో ముందుకు రావటం లేదని తెలియజేశారు.

అంకరూపమైనంగా దేశరక్షణకృషికి పని చేయాల్సివుండగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మనకు తెలుగులోనూ, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారంలోనూ నిమగ్నమై ఉంటున్నారని, ఇది సరైనది కాదని తెలియజేశారు.

అధికోత్పత్తికి కృషి చేయాల్సిన రైతాంగంపై అదనపు భారం మోపటం ముందిరాదనీ, నిధులను దుర్వినియోగ పెట్టడాన్ని రద్దుచేయాలని కోరారు.

తర్వాత చైనా దురాక్రమణను ఖండిస్తూ, దేశరక్షణ కృషిలో ప్రాణాల్పించిన యోధులకు జోహార్లర్పిస్తూ, కమ్యూనిస్టు నాయకుల్ని విడుదల చేయాలని కోరుతూ సభలో తీర్మానించారు

రాష్ట్ర విజ్ఞానవేదిక ప్రసాదీ బృందం "అమరవీరుడు" బుర్రకథ చెప్పారు (వి. వి.)

సభలు - సమావేశాలు

తూర్పుగోదావరి జిల్లా పుట్టపర్తిలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, పౌరులు భూతిపరుల సమావేశం ఈ నెల 13 వ తేదీన 12 గంటలకు ఇనుగుపూడిలో జరుగుతుంది.

కమ్యూనిస్టుల దేశభక్తి నిరూపణకు అవకాశమివ్వండి

అపనమ్మకం, అనుమానాలపై ఆధార పడవద్దని అసెంబ్లీలో శ్రీ వంకా సత్యనారాయణ విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 10

కమ్యూనిస్టులు తమ విజాయితీని, దేశభక్తిని రుజువు చేసుకోడానికి వారికి అవకాశం యివ్వాలని, అంతేగాని, వారిపై అపనమ్మకమూ, అవిశ్వాసాలతో వారిచిత్త శుద్ధిని శంకించవద్దనీ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వంకా సత్యనారాయణ శాసనసభలో చైనాదురాక్రమణపై ప్రతిపక్షం తరపున చర్చను ముగిస్తూ విజ్ఞప్తి చేశారు.

(శ్రీ వంకా ప్రసంగాన్ని లోగడ క్లుప్తంగా యిచ్చాం-సం)

శ్రీ వంకా తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"కమ్యూనిస్టుపార్టీ చేసిన తీర్మానంఎత్తుగడ అని చెప్పడానికి ఏ ఆధారమూలేదు. ప్రజలను అంటిపెట్టుకొని, కొన్ని సంవత్సరాలుగా అనేక త్యాగాలుచేస్తూ కృషి చేస్తున్న మేము మమ్మల్ని మేమే మోసగించుకొనే రీతిగా ఏదో ఒక తీర్మానం చేశామని చెబితే ఎవరూ నమ్మజాలరు.

(ప్రభుత్వం రక్షణ కమిటీలను ఏర్పాటు చేయక పూర్వమే కమ్యూనిస్టులు పోరబలతో అనేక పట్టణాలలో రక్షణ కమిటీలు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు, పాలకొల్లు, తణుకు, నిడదవోలు, మార్టేరు మొదలైన పట్టణాలలో ఇలాంటి కమిటీలు యేర్పాటుచేసి పెద్ద మొత్తాలు విరాళాలుకూడా వసూలు చేశారు.

"కమ్యూనిస్టుపార్టి తీర్మానం చేయడమేగాక, కమ్యూనిస్టు శాసన సభ్యులంతా రక్షణనిధికి ఒక నెలజీతం విరాళం యివ్వాలనికూడా ఆదేశించింది. పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ఉత్పత్తిని పెంచాలనీ, ఆరంగాలలో తనఅధీనంలోగల కార్యకర్తలకు కమ్యూనిస్టుపార్టి పిలుపు యిచ్చిందికూడా

"మాతృదేశాన్ని రక్షించుకోవడానికి కమ్యూనిస్టులకు మరొకవెరికీ తీసిపోరని పై విషయాలు రుజువు చేస్తాయి.

"కమ్యూనిస్టుపార్టి ఆమోదించిన తీర్మానం పార్టీసభ్యులందరికీ శిరోధార్యం. ఆ తీర్మానాన్ని అమలుజరపని వారిపై శిక్షణ తర్వగ తీసుకోడానికి కమ్యూనిస్టుపార్టీ వెనకాడదు అయితే కమ్యూనిస్టులు తమ విజాయితీని రుజువు పరచుకోడానికి వారికి మీరు అవకాశం కల్గించాలి.

"అచ్చం చేటలో కమ్యూనిస్టులు రక్షణ నిధి సేకరణ సందర్భంగా అటంకాలు కలిగించారన్న వారు కేవలం ఆరోపణ మాత్రమేనని అందులో నిజం లేదని స్థానికంగా జరిపినతగాదాలవల్ల ఈ రంగు పూత పూశారని ఆయన అన్నారు" ఈ ఆరోపణను ఆయన ఖండించారు.

(శ్రీకాకుళంజిల్లాలో శ్రీ సుందరయ్య చేసుబడ్డ ఉపన్యాసమంటూ కాంగ్రెస్ సభ్యులు చెప్పిన విషయాలను ప్రస్తావించి ఆయన, శ్రీ సుందరయ్య మా ప్రసంగం అలాంటి ఉపన్యాసమే చేసినట్లయితే వార్తాపత్రికలు ఆ ఉపన్యాసాన్ని ప్రముఖంగా ప్రకటించి ఉండేవి. అయితే ఆ ఉపన్యాసం పత్రికల్లో ప్రకటించబడక పోవడంయాస్తే, కాంగ్రెసుసభ్యులు చెప్పిన విషయాన్ని అనుమానించ వలసి వస్తోంది అందువల్ల శ్రీసుందరయ్యసభలో జేసిన ప్రసంగం ఆయన్ను గురించిగాని, ఆయన చేసిన పత్రికా ప్రకటనల విషయం గురించిగాని చెప్పడం న్యాయంకాదు అలాచేయడం ఎక్స్‌పార్టీ అవుతుంది అన్నారు శ్రీ వంకా.

తర్వాత ఆయన భారత దేశం అనుసరించే తటస్థ విదేశాంగ విధానం విషయం ప్రస్తావించి, పోలిస్తు, పెట్టుబడిదారీ కూటాలకు కాదూ మనదేశాన్ని సమ్మతంచేయాన్ని బట్టి, మన తటస్థవైదేశిక విధానంవల్ల మనకు మేలు జరుగుతుందని చెప్పారు. ఇతర దేశాలనుంచి సైన్యాన్ని సహాయంగా రప్పించుకోవడంవల్ల దేశస్వాతంత్ర్యాన్ని పోగొట్టుకోవడమే అవుతుందన్న ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన ప్రకటనను ఆయన ఈ సందర్భంగా ఉటంకించారు.

రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ క్యూబా సంక్షోభ సమస్యపై ప్రసంగ యుద్ధాన్ని నివారించిన్నట్లే, ప్రధాని శ్రీ నెహ్రూ మన మాతృదేశ రక్షణ కోసం పరాయి దేశాల సైన్యాన్ని ఆహ్వానించడాన్ని వ్యతిరేకించడంద్వారా మనుగుభాగాంధ్ర యుద్ధ ప్రమాదాన్ని నివారించారని శ్రీ వంకా పేర్కొన్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" చైనా చేసిన ప్రతిపాదనలు సమంజసంగా ఉన్నాయనీ, వాటిని సమర్థిస్తూ సంప్రదింపులు ప్రారంభించవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టు పార్టీ, భారత చైనా సరిహద్దు వివాద సమస్యపై రష్యా వైఖరికి తెలుపుతుంటూ స్వతంత్ర నిర్ణయం చేసినందుకు, సెప్టెంబరు కిలాటీ ప్లానాలకు వైదొలగితే కేవలం చైనాతో మనకు మిగిలాలని స్పష్టంగా చెప్పిందని ఆయన విశదం చేశారు భారత కమ్యూనిస్టు పార్టీ స్వతంత్రంగా ఆలోచించి, దేశరక్షణకు తగిన నిర్ణయాలు చేస్తుందని మనదానికి ఈ ఉదంతమే తగిన నిదర్శనమని శ్రీ వంకా ఉద్ఘాటించారు.

మనకు తోచిన విధంగా మన అభివృద్ధి విధానాన్ని రూపొందించుకొని, బలపర్చడం చేసుకోడానికి కమ్యూనిస్టు రాజ్యాలు ఎలా తోడ్పడుతున్నదీ ఆయన వివరించారు.

దేశంలో మిగ్ విమానాల తయారీకి ఒక కర్మాగారం నెలకొల్పడానికి సోవియట్ రష్యా నిర్ణయించిన విషయం ప్రస్తావించి దానివల్ల రష్యా భారతదేశంతో తనకుగల మైత్రీ భావం ప్రకటించిందని, మన రక్షణ శక్తిని పెంపొందించుకొనే విషయంలో రష్యాకుగల ఆసక్తి రుజువు అవుతోందని ఆయన వర్ణించారు పశ్చిమరాజ్యాలకునకి చేసే ఆయుధ సామగ్రి సహాయాన్ని గుర్తించినట్లే, కమ్యూనిస్టు దేశాలు మనకుచేసే సహాయాన్నికూడా గమనించాలని ఆయన అన్నారు. దీని కంతటికీ ప్రధానకారణం మన ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థవిదేశాంగ విధానమేనని, మన దేశం ఆవిధానాన్ని చేబట్టకున్నటయితే మనం ఇలాంటి విజయాలు సాధించ గలిగేవారం కాదని ఆయన ఉద్ఘాటించారు.

స్వతంత్రపార్టీ విషయం ప్రస్తావించి, ఆ పార్టీ ప్రధాని శ్రీ నెహ్రూను తొలగించి మనదేశాన్ని అమెరికా, బ్రిటన్ దేశాలతో కూడిన సామ్రాజ్యవాద కూటమిలోకి తీసుకుపోవాలని ప్రయత్నిస్తున్నదని హెచ్చరించారు. ప్రధాని నెహ్రూను తొలగించాలని చెప్పడానికి దమ్ములేక కేంద్రమంత్రివర్గాన్ని బలవత్తరం చేయాలనీ, లేదా కొన్ని మార్పులతో పునర్నిర్మాణం చేయాలనీ, ఇంకా ఇలాగే గొంతెమ్మ కోరికలు కోరుతున్నారని ఆయన వివరించారు.

అనిధానాలను జేబడితే మనం ఇలాంటి విజయాలు సాధించలేగలవారం కామని ఆయన ఉద్ఘాటించారు.

వస్త్రాలనిల్వల సమస్య ఆందోళనకరంకాదు

వాణిజ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 10

దేశంలో కొన్నిచోట్ల కొలిమిల్లు నిల్వలు కొంతవరకూ పేరుకున్నమాట నిజమే కాని, పరిస్థితి ఆందోళనకరంగా ప్రభుత్వం భావించడం లేదని వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయిషా లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హెచ్.సి. మహుక్ అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు శ్రీ షా సమాధానం చెబుతూ, ప్రస్తుత బట్టల ఉత్పత్తి స్థాయిని నిలబెట్టడానికి మిల్లులకు సహకారం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందన్నారు.

అహమ్మదాబాద్, బొంబాయి, పశ్చిమ బెంగాల్ మిల్లుల్లోనూ, యితర ప్రాంతాల్లో కొన్ని మిల్లుల్లోనూ వస్త్రాల నిల్వలు పేరుకొన్నట్లుగా రిపోర్టులు వచ్చాయని ఆయనన్నారు. తదితర ప్రాంతాల్లో 6 లక్షల 60 వేల బేళ్ళ (ఒకో బేలు రెండు వందల మీటర్లు) క్లాత్ నున్నట్లు తెలియవచ్చింది. అంగా, సగటున ఆమ్మకాల వారాల నిల్వ అన్నమాట.

కొలంబో సమావేశం

(1 వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ, ఈ దశలో ఎటువంటి రాజీప్రతిపాదనా చేయలేనని అన్నారు.

"తగిన వసులుబాటుతో కూడిన ప్రతిపాదనల"నుగూర్చి తక్కిన ప్రతినిధులు చెప్తే తాను వాటికి స్వాగతమిస్తగలనన్నారు. తమ తగాదావల్ల రెండు మహారాజ్యాల ప్రజలకూ, ఆసియా - ఆఫ్రికా దేశాలన్నిటి ప్రజలకూ, మొత్తంమీద ప్రపంచానికంతటికీ కలుగగల ప్రమాదాన్ని గుర్తించి, పరిస్థితిని మరింత విషమింపజేయగల ఎట్టి చర్యనూ పూనుకోవలదని భారత చైనా దేశాలకు విజ్ఞప్తి చేయడానికి మాత్రమే ఈ సమావేశం పాత్ర పరిమితమయినట్లున్నదని ఆయన అన్నారు.

డాక్టర్ సుబాంద్రియో ప్రసంగం

ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో ప్రసంగిస్తూ, తరుమధ్య వచ్చిన తగాదాను పరిష్కరించుకోవలసిందిగా భారత - చైనా దేశాలకు విజ్

స్త్రీలలో రావలసిన మానసిక పరివర్తన

ఉన్న చట్టాలనుకూడా వినియోగించుకోలేని పరిస్థితి తొలగించాలి

విజ్ఞానం, వివేకం, విద్య, ఉద్యోగం, సంస్కారం అంటూ ఇలా ఎన్నో ఆదర్శవంతమైనమాటల్ని నిత్యజీవితంలో ప్రతీక్షణం వింటూనో, అంటూనో వుంటాము పైగా స్త్రీకి సమానహక్కులు వస్తుతుంపోయినకక్షి కావాలని వేదిక లెక్కి ఉపన్యసిస్తాము. ఎన్ని ఉపన్యాసాలు, ఎన్ని ఆదర్శాలు వల్లించినా ఆచరణలోకి కాని అభ్యుదయ భావాలు హక్కులూ చట్టాల్లో దాగిఉంటాయి అలాజరగటానికి కారణం కొంతవరకు స్త్రీలే కారణం కూడా.

అప్పుడే భోంచేసివచ్చి పేపరు పుచ్చుకున్నానో లేదో వదిన వచ్చింది. ఈ సంగతి విన్నావా? .అంటూ

ఏమిటో, అంత విచిత్రమైన విషయం! మనసులో పేపరు చదువుకి అంతరాయం కలిగిందని కోపంగావున్నా వదిన తెచ్చిన కబురేదో వినాలనే కుతూహలంతో కోపం దిగమింగి అడిగాను నేనూ ఆడదాన్నే గా మరి, సహజ లక్షణం ఎక్కడికి పోతుంది?

"నేది మరీవిడ్డూరం పూరంతా చెప్పకుంటుంటే" విషయం చెప్పకుండా వదిన అలా దాచిమాటాడేసరికి కొంచెం కోపంగా "చెప్పవదోయ్ పరిగాచెప్పు పెద్ద కొంపలంటుకుపోయినంత సీరియస్ గా మొంకలు పెట్టి అంత దాచుకోవటం జేనిలో" అన్నాను.

"మరి వాళ్ళ పార్వతిలేదూ, ఆడ రామయ్య గారికోడలు, మొగుడికి విడాకులిచ్చి పుట్టింటికి పోయిందట!' అన్నది

[illegible] ఇంకేనా! మనకో [illegible] ఉన్నాముగా ఆ పిల్ల అలా [illegible] బతికిపోతుందా! మనకి చూట్టానికి [illegible] ధైర్యంగా ఉన్న ఆ సంసారంలో ఆ పిల్ల ఇన్ని రోజులు వుండటమే [illegible] పోనీ ఇప్పటికయినా సుఖపడుతుంది" అన్నాను.

"ఆ ఏంసుఖం ఒకణ్ణి ఒదిలి ఇంకొకణ్ణి చేసుకోవటానికి సిగ్గూ అభిమానమూ ఉండక్కర్లా అసలు మనకాపంగతులన్ని తెలియవుకాని ఆ పిల్ల పెళ్ళికాకముందే ఎవర్లో ప్రేమించిందట, పెళ్ళి అయ్యాక కూడా అతనంటేనే ఇష్టమట. అది తెలిసే రామయ్యగారి అబ్బాయి అపిల్లని పరిగా చూడలేదట" వది వింతేదో చెప్పబోయింది.

నాకు మాత్రం ఆ మాట వింటూంటే అసహ్యం, చిరాకుతోపాటు వంటిమీద తేళ్ళూ, జెర్రులూపాకుతున్నంత గావుంది. "ఎవరు పోగుచేస్తున్నారు గాలిబుర్రు? ఎవర్లైనా అంటే అన్నారు; నువ్వెలా విన్నావు! పైగా నాదాకా మోసుకొచ్చావ్ రోజు రోజుకూ నీకూడా బుద్ధీ, మతీ మందగిస్తున్నాయిలాగుంది" అన్నాను. నాకోపం గ్రహించిన వదిన తప్పున "అది కాదమ్మా, నలుగురూ చెప్పుకుంటున్నారు. నిన్నటినుంచి ఆడాడుగా అందరూ మూటే చెప్పు .."

వదినమాటని మధ్యలో నే తుంచి ..

"అందరూ అంటే ఎవర్లో ఆ పాపాల పిబ్బమీద పెట్టకే నాకో!"

(మావూళ్ళో కాలం ఆరగని బాతాఖానీ రాయుళ్ళకోసం ఓ దిబ్బ వుండి తెండి).

"అబ్బే అక్కడే అని ఏముంది? పూరంతా .."అన్నది వదిన

"వదినా ఊరంతా చెప్పుకోవటం ఒకటీ, నువ్వూ నేనూ చెప్పుకోవటం ఒకటీ. ఊరందరికీ పార్వతి బాహ్య జీవితమే తెలుసు. మనకి పార్వతి అంతర్యంకూడా తెలుసు. పార్వతి నిన్నటివరకూ మన స్నేహితురాలు. ఇప్పుడో అంతే. అది రామయ్యగారి కోడలుగా మనం ఎప్పుడూ చెప్పుకోకుండా ఉబ్బసపువ్యాధి రామయ్యగారూ! జాబానికి పోతే రెండు నెలలైనా కాంపకి రా పార్వతిని భర్తా, తాగి బజార్లో ఒళ్ళు తెలియకుండా దొర్లాడి ఇంట్లో వదినగారిమీద పెత్తనం చెలాయించే మరిది పీళ్ళందరినీ అన్ని విధాలా బాగుచెయ్యాలని, తన ఇంటిని స్వర్గంగా మార్చుకోవాలని ప్రయత్నించే పార్వతిని మనం కొంతకాలం క్రితం ఆ వ్యసనపరుల ముందు నిలిచిమాట్లాడగల ధైర్యం ఓర్పు ఎలా వచ్చినదో? అని ఆశ్చర్యంగా అడిగాము గుర్తుందా? దాని జవాబుకి మనమెంత ఆశ్చర్యపోయామోమాడా గుర్తుపుండేవుంటుంది

"మనిషి ఆశాజీవి ఎప్పుడో సుఖపడతాం. రేపు రుపకి ఆనందంగా గడుస్తుంది అనే ఆశ సుఖపడాలనే బలీయమైన కాంక్ష (అది స్వార్థంకూడా) మనుషులకి అమితమైన బలాన్నిస్తుంది ఇదే ఫలితాలని కాలమే నిర్ణయిస్తుంది" అని అంటే ఆ రోజున దాని జవాబుకి మనం మనసులో ఆనూయకూడా పడ్డామేమో దాని ఆశ్చర్యకరమైన ఆత్మవిశ్వాసానికి అలాంటివనుకి తీరోజు ఆసంసారాన్ని గడ్డిపోచలా తుణప్రాయంగా తెంపి పెళ్ళిపోయిందంటే ఎంతటి బలవత్తరమైన పరిస్థితుల ఒత్తిడో అర్థంచేసుకోకుండా మనకితోచినట్టు అనుకోవటం మనకి తెలియని వాటిని విని అవే నిజం అనుకోవటం అసహ్యం గాదూ? .." అన్నాను... "ఏమోలే అమ్మా అంతా అనుకుంటే, నేనూ అన్నానూ దానికి నువ్వింత ఉపన్యాసం ఇచ్చావు..." కొంచెంకోపంగా అంది ... అయినా ఆవిడకోపం కొన్ని నిముషాలేనే సంగతి

శ్రీమతిక్రాంతి

నాకు తెలిసిందే కనుక నేనూ నవ్వుతూ వూరుకున్నాను ...కాని ఇలాంటి విచారాలా వింటూ వుంటాము. నిత్య జీవితంలో ఇటువంటివి ఎన్ని అభూత కల్పనలు, ఎన్ని అల్పవిషయాలు, మరి కొన్ని, అర్థంలేని అపవాదులు! వీటిని ఊహల ఊహలతో అంచెలంచెలుగా అందుకుని శేర్ చెయ్యటంలో స్త్రీలదే పైచెయ్యి.

మొన్న మహిళాభ్యుదయంవ్యాసాల్లో ఢిల్లీలో జరిగిన భారత మహిళా సమాఖ్య వార్షిక మహాసభలలో కొన్ని ఇర్వల ఉదాహరణలిచ్చాము. ఈ వాత దుర్గాబాయి దేశముఖ్ గారి పత్రికలువున్నాయి. లీగల్ గా సైతికంగా, రాజ్యాంగ చట్టరీత్యా అన్ని హక్కులూ వున్న స్త్రీలకు తమ సమస్యలను నిర్భయంగా ఎందుకు పరిష్కరించుకోలేకపోతున్నారు. ..... యీ ప్రశ్నకి జవాబుకోసమే నేను పై సంఘటన ఉదహరించాను హక్కుల్నైతే ఉన్నాయి. నిజమే లాభం ఏమిటి? అలా లాభం పొందలేకపోవటం మనలో పౌర్యల్యమే ఒక స్త్రీ ఏకారణం చేతనయినా విడాకులిచ్చినా, ఆర్థిక హక్కు నిరాకరించినా లేక స్వయం శక్తితో బ్రతకాలని ఆపేక్షించినా ఆమెపోటి సోదరీమణులే ఆ మెను అధిక్షేపిస్తారు. ఆ ఆక్షేపణలను తట్టుకు నిలబడగల ఆత్మస్థైర్యం మన కింకా రాలేదు. ఇంట్లో ఎన్ని బాధలున్నా భర్తా, అత్తా, ఆడుబిడ్డల భారం భరించవచ్చు. కాని బయట కొచ్చి సంఘంలో ఒంటరిగా నిలబడి వందలాది సోదరీమణులకు సంజాయిషీ చెప్పలేదు. అందుకనే ఎన్ని హక్కులు ఉన్నా తమ కోసం కేటాయించుకున్న గోడల్ని అధిగమించి ముందుకు రాలేక పోతున్నారు.

ఈ పరిస్థితికి అజ్ఞానమే కారణం కాదు విద్యా వివేకంఉన్న స్త్రీ కూడా తోటి సోదరీమణి ఏ పరిస్థితుల ప్రాబల్యంతో భర్తకు విడాకులిచ్చిందో, మరి ఏ అవమానభారంతో క్రుంగి ఆర్థిక హక్కుని కాంక్షించుతుందో ఇన్ని ఆలోచించు అవకాశం లభించినంత వరకూ ఆడిపోసుకోవటం, వారి మంచి చెడ్డల్ని గురించి ఆలోచించి నిర్ణయించే ఓపికలేని స్త్రీలు మనలోని మూడొంతులున్నారు ఇక యీ చట్టాలూ చచ్చి యేమిలాభం? ఏ పని కైనా ఫలితం కావాలంటే ముందు మన మానసికాలోచనల్లో మార్పు రావాలి. మన విమర్శల్లో తోటి సోదరి పరిస్థితిని అర్థం చేసుకుని సానుభూతి చూపించగల సహృదయభావం ఇమిడివుండాలి విద్యా ఉద్యోగాలన్నా వివేకం ఆలోచనా జ్ఞానం, తోటి సోదరిని ఆదరించగల సౌజన్యం కావాలి. ఈ పరివర్తన మనలో రానంతకాలం ఎన్ని హక్కులున్నా యీ సాంఘిక దురన్యాయాలిలా సాగిపోతూనే వుంటాయి

ఎందరో అభాగినులు యీ అన్యాయాలకు ఆహుతి అవుతూనే వుంటారు పురుషులు చేసే ఏపనియినా సహించగల స్త్రీ అడేపని తనతోటి సోదరిచేస్తే భరించలేదు అది మనలోవున్న బలహీనతే కావచ్చు, అసూయవల్ల కావచ్చు, మరింకే కారణంతో నయినాసరే అలా ఒంటరిగా నిలబడ్డ స్త్రీని కాళ్ళూ మనమే తొక్కుతుంటాము. అలాంటప్పుడు ఎన్ని హక్కులూ చచ్చి ఏం లాభం? మానసికమైన మార్పు మన ఆలోచనల్లో విమర్శలో సహృదయత లేనప్పుడు చదువూ వివేకం ఉన్న స్త్రీ తను మారి తన చుట్టూవున్న వారిని కూడా మార్చటానికి ప్రయత్నించేది పోయి ఆ విద్యాపరతే తోటి సోదరిని ఆడిపోసుకోవటం జరుగుతున్నప్పుడు అజ్ఞానులదేముంది? తను ఉద్యోగంచేస్తూ ఇంకో ఉద్యోగినిని అవినీతిపరురాలుగా మారి తనడంచే విద్యావంతు లెందరో ఉన్నారు. అలాంటివారిని కూడా మనం నిత్యం చూస్తూనే ఉన్నాము ఈ పరిస్థితులన్నీ మారాలంటే ముందు మహిళా లోకంలో మార్పు రావాలి. ఆ పరివర్తన మానసికమైంది, చైతన్యవంతమైనదిగా వుండాలి అప్పుడు స్త్రీజాతి సత్ప్రవర్తనంతో పురోగమిస్తుంది.

తల్లులకు సలహాలు:

చంటిబిడ్డలకు ఆహారం

నవశిశువుకు తల్లిపాలంటే శ్రేష్ఠమైన ఆహారం ఇంకొకటిలేదు. అందులో ముఖ్యమైన మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, కార్బోహైడ్రేట్లు పాలలోని చక్కెర పదార్థం, ఖనిజపు క్షారాలు, విటమిన్లు, నీరు అన్నీ వున్నాయి.

ఆవు పాలలో కొన్ని ద్రవాలను కలిపినట్లయితే అది దాదాపు తల్లి పాలకు సరిసమానం కావచ్చు అయినా యిది నవశిశువుకు తల్లిపాలంత బలకరంకాదు

తల్లిపాలలోని మాంసకృత్తులు, ఆవు పాలలోని మాంసకృత్తులు కంటే తీర్గకారులు. ఆవు పాలమీద పెరిగే బిడ్డకు ఎనీమియా - అంటే రక్త కూన్యత రికెట్స్ జబ్బులు రావడానికి వీలున్నది.

బిడ్డ పెరుగుదలకు కావలసిన పోషక పదార్థాలన్నీ తల్లి పాలలోవున్నాయి. విటమిన్లు, ఎంజైమ్స్ సమృద్ధంగా ఉండటమేగాక బిడ్డకు జబ్బులు రాకుండాచేసే రక్షణశక్తికూడా ఆ పాలకున్నది దాదిపాలైనా బిడ్డకు తల్లి పాలంత శ్రేష్ఠం కావు.

కొన్ని బాల వ్యాధుల చికిత్సలకు తల్లిపాలే బిడ్డకు అవసరమవుతున్నాయి కూడా.

కొందరు తల్లులు అంటూ వుంటారు. "నాటుపాలు అంత మంచివి కావు "అని, ఆ మాట నిజం కాదు.

తల్లిపాలను బిడ్డకు ఆ పాలు కాగేటప్పుడే తల్లితో మంచి సాన్నిహిత్యం ఏర్పడుతుంది. క్షుధితమైనకంటే తల్లికి చనుబాలివ్వటమే తెలిసకూడా!

పోత పాలు పట్టేటప్పుడు వాటిని మిశ్రమం, వేడి యెప్పుడూ ఒకే విధంగా వుండేపోతే బిడ్డకు అశ్రద్ధం చేస్తుంది.

శిశు జననానంతరం 6-8 గంటల తర్వాత బిడ్డకు తల్లి పాలివ్వాలి. ఆతర్వాత ప్రతిమూడు గంటలకూ ఒక మాటు పాలివ్వాలి.

బిడ్డ ఎంత కార్శ్యతతో పాలు కాగలిగితే తల్లికి అంత ఎక్కువగా పాలు పట్టుతాయి.

ఉదయం 6గంటలకూ, 9గంటలకూ, మధ్యాహ్నం 12 గంటలకూ, సాయంత్రం 3 గంటలకూ, 6 గంటలకూ, మళ్ళీ రాత్రి 9 గంటలకూ, 12 గంటలకూ బిడ్డకు పాలు కుడపాలి రాత్రి 12 గంటలు మొదలు ఉదయం 6గంటల దాకా బిడ్డకు విశ్రాంతి వుండాలి బిడ్డ పాలు కుడిచాక 12, 15 నిమిషాలమధ్య చేపిన పాలను పిండిపెయ్యటం మంచిది.

బిడ్డ పుట్టినప్పటినుంచీ ఈ నియమాన్ని పాటించటం తల్లికీ, పిల్లకూ శ్రేయస్కరం.

బిడ్డ, మొదటి నెలలో 600 నుండి 700 గ్రాముల బరువుంటుంది. రెండవ నెలలోను, ఆ తరువాత ఈ బరువు 50 గ్రాములు తగ్గుతుంది.

బిడ్డ బరువులో అభివృద్ధి లేనప్పుడు తల్లి పాలతోపాటు అదనపు ఆహారాన్ని యిస్తుండాలి.

పాలు త్రాగాక బిడ్డ ఆరుబయట దక్కగా నిద్రపోతున్నట్లయితే, బిడ్డ పరిస్థితి సంతృప్తికరంగావున్నదన్న మాట.

తల్లికి బాగా పాలురావాలంటే, తల్లి టీ, పాలు, లేసీ, పెరుగు, మీగడ, కూరగాయలు, పండ్లు మొదలైన వాటిని శుభ్రంగా తీసుకుంటూ వుండాలి.

రెండవ, మూడవ నెలనుండీ బిడకు పండ్లరసాలు, పట్టుతుండాలి వేడిచేసి వడగార్చిన నీటితో కలిపి పండ్లరసాలు పట్టుతుండాలి నిమ్మ, సారిపండు, కాబేజి మొదలైన వాటి రసాలను పట్టవచ్చు.

నాల్గవ, బిడవనెల వచ్చే వరకూ, బిడ్డకు తల్లిపాలు చాలు.

బిడ్డ నెలబట్టి పండ్లరసాలు, కూరగాయలు, ఆరెంజ్ రసాలు, గంజి మొదలైనవి అదనంగా యిస్తుండాలి. పదకొండో నెల, 12 వ నెల వచ్చాక తల్లి పాలు మానెయ్యవచ్చు. శిశువులకు తొలి దశలో తల్లుల చనుబాలివ్వటమే ఉత్తమం.

— సోవియట్ భూమినుండి

దేశరక్షణకృషిలో మహిళల పాత్ర

విశాఖపట్నం సభలో ఆంధ్రగవర్నర్ సతీమణి రాజకుమారీ నగేశ్ ప్రసంగం

విశాఖపట్నం, డిసెంబరు 8

జాతీయ గ్రహణ కృషిలో పురుషులే గాక, మహిళలు కూడా తమ వంతు పాత్రను నిర్వహించవచ్చని, అలా నిర్వహించడం విధి యని గవర్నర్ సతీమణి శ్రీమతి రాజకుమారీ నగేశ్ నేడిక్కడ జరిగిన ఒక మహిళల సభలో ప్రసంగించారు. మహిళలు చేయవలసిన పనులను నిర్దిష్టంగా పేర్కొన్నారు కూడా.

నేడుదయం కేజీహెచ్ కార్యాలయంలో విశాఖపట్నంలోని భారత రెడ్ క్రాస్ సొసైటీకి అధ్యక్షురుగా జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. రత్నంగారు ఏర్పరచిన మహిళల సభలో ఆంధ్రగవర్నరు సతీమణి, సైనికుల సంక్షేమ ఉపసంఘానికి కార్యస్థాయిలో అధ్యక్షురాలు అయిన శ్రీమతి రాజకుమారీ శ్రీ నగేశ్ ప్రసంగించారు.

గవర్నరు పత్నిని ఆహ్వానిస్తూ శ్రీ పి. వి. రత్నంగారిలా అన్నారు.

"విశాఖ రెడ్ క్రాస్ శాఖ ఇప్పటికి సైనికుల సంక్షేమనిమిత్తం రు.4,000లు వసూలు చేసి పంపింది మూడు కేలు ఉలెన్ ప్రూవర్లను నిమిత్తం ఊలు కావాలని ఢిల్లీ రెడ్ క్రాస్ కేంద్రానికి వ్రాశాము. దుప్పట్లు, తలగడ గలీబులు 1 బంగీ అప్పుడే పంపాము. విశాఖపోర్టులో దిగి కేరళ కాలు పిబ్బంది నుండి సైనికావసరాల నిమిత్తం డబ్బాలలో నిల్వ అయివున్న ఆహారపదార్థాలను విరాళంగా సేకరించుకుంటున్నాయి వాటిని బయటకు తేవడానికి కష్టమ్స్ డ్యూటీ చెల్లించాలనే నిబంధనలు అడ్డు వస్తున్నందున వాటి పడలేకపోయాం కేంద్ర ప్రభుత్వంపై ఈమాట పలుకుబడిని వినియోగించాల్సివుంది"

శ్రీమతి రాజకుమారీ మాట్లాడుతూ సైనిక సంక్షేమ ఉపసంఘం రాష్ట్ర స్థాయిలో చేస్తున్న కృషిని వివరించారు. సైనికులకు అవసరమయిన దుస్తులలో అన్ని రకాలను కొద్ది సంఖ్యలో తయారు చేసుదానికి ప్రయత్నించి ఉన్ని టోపీలను, ఉన్ని మేజోళ్ళను యెక్కువ సంఖ్యలో తయారు చేయడానికి పూనుకోవలసి వచ్చింది. డబ్బాలలోవున్న వైతేనే ఆహారపదార్థాలు సైనికులకు వినియోగపడతాయి కాబట్టి విశాఖంగా వచ్చిన యితర విధాలైన ఆహార దినుసులను అమ్మి డబ్బుగా మార్చి పంపమని చెప్పారు. రెడ్ క్రాస్ ద్వారా రాబంగీలు పంపి ఉచిత రైల్వే వాగన్ సదుపాయం పొందమని హితవు చెప్పారు తాను అల్లుకొని వచ్చిన ఒక పూలబుట్టా నేనూ శ్రీమతి రవుత్ కు యిచ్చాను.

(వి. వి.)

గవర్నరుచే నౌకాదళాల వందన స్వీకారం

విశాఖపట్నం, డిసెంబరు 8

ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ యస్. యం. శ్రీ నగేశ్ నేడుదయం యిక్కడి నావికాస్థావరంలో నావికుల వందనం స్వీకరించారు. నావికాస్థావరపు ఐ. ఎన్. ఎస్ సర్కార్స్ లోనికి గవర్నరు కారాగారి తూర్పులోస్తా నావికాదళాధిపతి కమోడోర్ కె. ఎస్. మెహ్తా వారిని ఆహ్వానించారు.

సైనిక వందనం స్వీకరించిన పిమ్మట గవర్నరు వివిధ పోటీలలో గెలుపొందిన నావికుల బృందాలకు బహుమతులు పంచారు. కేవలం తమ విధుల్ని మొక్కుబడిగాకాక్కుట్లు నిర్వహించడంగాక సేవాతత్వంతో, సంకుచిత స్వార్థప్రయోజనాలకు తావులేకుండా, పట్టుదల, ఉత్సాహాలతో చేయడం యీ నావికుల పరిస్థితుల్లో అత్యవసరమని అధికారులకు నావికులకు పుద్బోధించి అన్నారు. (వి. వి.)

ఉలిచి సెంటర్ ఉపాధ్యాయ సమావేశం

డిసెంబరు, 8

గుంటూరుజిల్లా అమృతలూరు పంచాయతీ సమితికి చెందిన ఉలిచి సెంటరు ప్రాథమికోపాధ్యాయ సమావేశం బి. డి. ఓ శ్రీ యం ఉమామహేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది. 32 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు మరికొందరధికారులు సభకు హాజరయ్యారు

దేశ రక్షణలో ప్రభుత్వమునకు ఉపాధ్యాయులు చేయవలసిన సహాయము గురించి, బి. డి. వో తెలియజేశారు. పంచాయతీ సమితిలోని ప్రతి పాఠశాలకు సెకండ్రేడు ఉపాధ్యాయుల పర్యటనలు, మూడవ తరగతి నుండి ఇంగ్లీషు బోధన, బోధనా పద్ధతి, స్కూలు లేటిన్ సేవింగ్సు డిపాజిట్లు గురించి సీనియర్ డిప్యూటీ ఇన్ స్పెక్టరు శ్రీ వి. హనుమయ్యగారు ఉపన్యసించారు.

జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ బొల్లిపర సుబ్బారావుగారు సమావేశంలో పాల్గొన్నారు.

భారతదేశ పరిస్థితులు రక్షణా శత్రు సైన్యాలతో పోరాటంగా పోరాడి, అనువులు బాసిన వీరయోధులకు జోహార్లు అర్పించారు.

జాతీయ రక్షణనిధికి ఈ సెంటరు ఉపాధ్యాయులందరు ప్రతి ఒక్కరు కన్యుములేటివ్ సేవింగ్సు డిపాజిట్ లో వారివారి శక్తినిబట్టి ప్రతినెలకు రు. 10 నొప్పున రు, 10 సంవత్సరములు చెల్లించుటకు బి. డి. ఓ, యస్. డి. ఐ లయెదుట ఆమోదము తెలియజేశారు. సెంటరికి దానికిసంబంధించిన ఫారములు ప్రతిఒక్కరూ పూర్తిచేసి యిచ్చారు.

స్వచ్ఛంద సేవాదళాలు-స్త్రీలు

నూతనసంస్థ నిర్మాణమే కాదు నూతన దృక్పథంకూడా అవసరం

జాతీయోద్యమం భారత మహిళలో అపూర్వమైన రాజకీయ చైతన్యం కలిగించివారిలో ఈనాటి సాంఘిక, వైజ్ఞానిక విద్యాభివృద్ధులకు పునాది అయింది. సాంఘిక దురాచారాల చీకటినుండి సాంఘిక సంస్కరణోద్యమాలువారిని వెలుగులోకి తీసుకొనివచ్చాయి భారతదేశం స్వాతంత్ర్యం పొందిన ఈ పదిహేను సంవత్సరాల కాలంలోను తిరిగి ఈనాడు దేశరక్షణకర్తవ్యం వారిలోఅపూర్వ రాజకీయ సంచలనం కలగించింది. తాటాకుల మంటవలె చప్పున చల్లారిపోయే దానిలా వదలక స్త్రీ జనాభ్యుదయ కార్యక్రమాలకు ఈ ఉత్సాహాన్ని వల్లించాలి.

దేశరక్షణ కృషితోబాటు దేశాభివృద్ధి కార్యక్రమాలనుకూడా తోడించే ఉద్యమంతో ఈనెల 7 వ తేదీన ప్రధాని నెహ్రూగా అధ్యక్షతను మహిళా సంస్థను ఏర్పాటు చేశాం. సమాజాభివృద్ధి-పంచాయితీ రాజ్ కేంద్ర సంఘాధ్యక్షురాలైన ఈ నూతన సంస్థ వెలసింది. ఇది గ్రామీణ స్వచ్ఛంద సేవాదళ సంస్థ. వ్యవసాయోత్పత్తి, విజ్ఞాన ప్రచారం, గ్రామరక్షణ ఈ స్వచ్ఛంద సేవాదళ సంస్థ లక్ష్యాలు. దీనికి మహిళా విభాగం కూడా వుంటుంది ఈ పైమాటు లక్ష్యాలను నెరవేర్చడంలో స్త్రీలను ఉత్సాహపరచి వారిని స్వచ్ఛంద సేవాదళంలో పాల్గొనేటట్లు చేస్తుంది. పాడుపు, ఆర్థిక పద్ధతులు, సైనిక కుటుంబాల సంక్షేమాన్ని చూడటంలో స్త్రీలు తోడ్పడేటట్లు చేస్తుంది. ప్రథమ చికిత్స, నర్సింగ్, డ్రిల్లు శిక్షణకూడా స్త్రీలకు యివ్వబడుతుంది.

క్లుప్తంగా ఇదీ, స్వచ్ఛంద సేవాదళ సంస్థ కార్యక్రమం.

శేటిపరిస్థితులకనుగుణ్యంగా స్త్రీలకు ఒక కార్యక్రమం యివ్వడానికి ఈ సంస్థ ఏర్పడటం గ్రామగ్రామాన దీనికి శాఖలు ఏర్పర్చుకుండటం హర్షించతగిన విషయమే.

కాని నూతనసంస్థ నిర్మాణం తలపెట్టడమేకాదు నూతన దృక్పథాన్ని కూడా అవలంబించాలి. లేనిపక్షంలో ఇది వరకు ఏర్పరచిన సంస్థలు, కార్యక్రమాలవలెనే ఇది పూర్తిగా ఆచరణలోకి రాక కాగితంమీదనే ఉండిపోతుంది.

గత పదిహేను సంవత్సరాలుగా కేంద్ర సంక్షేమసంఘం ఆధ్వర్యాన జేకేయం తరగా మహిళాభ్యుదయ కార్యక్రమాలు కొనసాగాయి ఇందుకు సమాజాభివృద్ధి కేంద్రాలు, బ్లాక్‌లు సహకరించడానికి తగుపథకాలు నిర్వహించబడినాయి స్త్రీలలో సాంఘిక, రాజకీయ చైతన్యంఎక్కువగా పెంపొందించడానికి ఈ సంక్షేమ కార్యక్రమాలు తోడ్పడలేదు. స్త్రీలు ఈ నాటికీ ఏ సాంఘిక అసమానతవల్ల కనుకబడి ఉన్నారో, ఏ సాంఘిక చట్టాలు వారి నిత్యజీవితంలో తోడ్పడలేక పోతున్నాయో, వారి ఆర్థిక పరాధీనస్థితి ఈనాటికి ఎందుకు కొనసాగుతూందో ఆలోచించి, నివారణోపాయం కనిపెట్టనిదే వారిలో సమగ్ర చైతన్యం, ఉత్సాహం జనించవని గుర్తు అవుతున్నది.

సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీకి లభించనంతవరకు, సమాజంలో ఆమె పురుషునితో సమాన అస్థితి పొందలేదు. అప్పుడు కాని ఆమె జాతీయపునర్నిర్మాణ కృషిలో తనవంతుపాత్రనిర్వహించలేదు.

స్త్రీలకు సమాన హక్కులయితేనే చట్టాలతే ఉన్నాయి. కాని అవి అమలు జరుగుట స్త్రీల విద్యాభివృద్ధికి తగు ప్రోత్సాహంలేకు చదువుకున్నా, ఉద్యోగాలు దొరకవు. దొరికినా వారి ఉద్యోగ నిర్వహణకు అనువైన పరిస్థితులు సౌకర్యాలు కల్పించబడవు. అసంఖ్యాకంగావున్న స్త్రీలకుఅక్షరజ్ఞానం ఇంకా లేదు ఇది కేవల స్త్రీల పరిస్థితి. ఈ స్థితిని తొలగించే కార్యక్రమాన్ని తోడించినప్పుడే జాతీయాభివృద్ధి కార్యక్రమంలో స్త్రీలు సంపూర్ణంగా పాల్గొనడానికి తగు వాతావరణం ఏర్పడుతుంది

గత పదిహేను సంవత్సరాలుగా కేంద్ర సంక్షేమసంఘం ఆధ్వర్యాన జేకేయం తరగా మహిళాభ్యుదయ కార్యక్రమాలు కొనసాగాయి ఇందుకు సమాజాభివృద్ధి కేంద్రాలు, బ్లాక్‌లు సహకరించడానికి తగుపథకాలు నిర్వహించబడినాయి స్త్రీలలో సాంఘిక, రాజకీయ చైతన్యంఎక్కువగా పెంపొందించడానికి ఈ సంక్షేమ కార్యక్రమాలు తోడ్పడలేదు. స్త్రీలు ఈ నాటికీ ఏ సాంఘిక అసమానతవల్ల కనుకబడి ఉన్నారో, ఏ సాంఘిక చట్టాలు వారి నిత్యజీవితంలో తోడ్పడలేక పోతున్నాయో, వారి ఆర్థిక పరాధీనస్థితి ఈనాటికి ఎందుకు కొనసాగుతూందో ఆలోచించి, నివారణోపాయం కనిపెట్టనిదే వారిలో సమగ్ర చైతన్యం, ఉత్సాహం జనించవని గుర్తు అవుతున్నది.

సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీకి లభించనంతవరకు, సమాజంలో ఆమె పురుషునితో సమాన అస్థితి పొందలేదు. అప్పుడు కాని ఆమె జాతీయపునర్నిర్మాణ కృషిలో తనవంతుపాత్రనిర్వహించలేదు.

స్త్రీలకు సమాన హక్కులయితేనే చట్టాలతే ఉన్నాయి. కాని అవి అమలు జరుగుట స్త్రీల విద్యాభివృద్ధికి తగు ప్రోత్సాహంలేకు చదువుకున్నా, ఉద్యోగాలు దొరకవు. దొరికినా వారి ఉద్యోగ నిర్వహణకు అనువైన పరిస్థితులు సౌకర్యాలు కల్పించబడవు. అసంఖ్యాకంగావున్న స్త్రీలకుఅక్షరజ్ఞానం ఇంకా లేదు ఇది కేవల స్త్రీల పరిస్థితి. ఈ స్థితిని తొలగించే కార్యక్రమాన్ని తోడించినప్పుడే జాతీయాభివృద్ధి కార్యక్రమంలో స్త్రీలు సంపూర్ణంగా పాల్గొనడానికి తగు వాతావరణం ఏర్పడుతుంది

మహిళా సంక్షేమ సంఘాలు స్త్రీలకు చేతిపనులు నేర్పడానికి, స్వల్ప కాలశిక్షణలు పెట్టి ఉపాధ్యాయినులుగా తయారుచేయడానికి, అక్షరజ్ఞానపిక కార్యక్రమాలు అవసరమైనంత విస్తృతంగా కాకపోయినా, కొంత మేరకైనా తోడ్పడ్డాయి. ఇంకా పదింతలు ఈ

(మిగతా 6 వ పేజీలో)

హైద్రాబాద్ - విజయవాడ రాష్ట్ర చేనేత సంఘాలవిలీనానికిగల అడ్డంకులు

అధికారంలో తిష్ఠవేసియున్న నాయకమ్మన్యుల పదవీకాంక్ష తప్ప, సామాన్యులెవరూ కాదని వివరణ

ముమ్ముందు సక్రమపాలనకు, అధికార వికేంద్రీకరణకు కొన్ని సూచనలు

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘ మహాజనసభ 1962 డిసెంబరు 22 న విజయవాడలో జరుగనున్న సందర్భంగా ఇంత వరకూ అందరికీ విదూరంగా కన్పిస్తున్న రెండు రాష్ట్ర చేనేత సహకార సంఘాలను ఒకటిగా ఏకం చేయవలసిన ఆవశ్యకతను తెలుపుతూ శ్రీ జి పున్నయ్యగారు వ్రాసిన ఈవ్యాసాన్ని ప్రచురిస్తున్నాం వారు తురంగంలో లోతుపాతులు సంపూర్ణంగా గ్రహించిన వారనుటకు వారు నిర్వహించియున్న పదవులు పాక్షం రెండు రాష్ట్ర చేనేత సంఘాలు అలాగే కొసపాగుతుండటం, నాయకుల మధ్య అరని చిమ్మరగులుతూవుండటం ఫలితంగా, విశేషంగా చేనేత మగ్గాలు గలిగిన రాష్ట్రాలలో ఒకటైన ఆంధ్ర ప్రదేశ్‌లోని సహకార సంఘాల చేనేత పనివారు ప్రభుత్వ సహాయాలను పూర్తిగా పొందలేక పోవటం, నాయకుల అవినీతివల్ల అధికార వర్గంలో జొరబడిన కుళ్లు మొదలైన వాటిని కూడా ఆయన ఇందులో మాత్రప్రాయంగా ప్రస్తావించారు

—సం॥

ఆంధ్రదేశ చేనేత సహకారసంఘం యిప్పుడో పోరాటరంగంగా తయారైంది 22.12.62 న యీ సంఘానికి కార్తపాలకవర్గసభ్యులను యెన్నుకొనుటకు మహాసభ జరుగనున్నది. అందువల్ల యీ రంగంలో సంచలనము యెక్కువైనది

1953 సం॥ లో యీ సంఘాన్ని మద్రాసు సంఘంనుండి విడదీయకముందే దీని పాలకవర్గంలో రెండు పార్టీలు యేర్పడివుండినవి ఈ రెండువర్గాలలో ఒకటి ఆంధ్ర కోస్తా జిల్లాలకు చెందినది. రెండవది రాయలసీమకు సంబంధించినది. ఆంధ్ర వర్గం ఆంధ్ర చేనేత కాంగ్రెసు నాయకుల పలుకుబడిగలదు, రాయలసీమ వర్గం శ్రీ మూగాని సోమప్పగారిపలుకుబడిలోనుపనిగల్గివున్నది 1956 డిసెంబరు, 1959 డిసెంబరులలో జరిగిన ఎన్నికలలో ఆంధ్ర వర్గానికిగల బలాన్ని నిలబెట్టుకున్నారు

1956 సం॥లో ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తర్వాత తెలంగాణావర్గం కూడా రంగంలోనికి రావలసివచ్చినది. ఆంధ్ర ప్రదేశ్ యేర్పడకముందే హైద్రాబాద్ కేంద్ర చేనేత సహకార సంఘం పని చేస్తూ వుండినది ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తర్వాత యీ రెండు కేంద్రసంఘాలను ఏకం చేయడం అవసరమని ప్రభుత్వానికి తోచి ఆ విధంగా నూచించింది ఈ ఊదవనను యెవ్వరు కాదనక పోయినా యే వర్గమూ మనసున్నూర్తిగా బలపర్చలేదు. ఇంతలో హైద్రాబాదు సంఘ అధ్యక్షులు, తెలంగాణా వర్గ నాయకులు అయిన శ్రీ కొండా లక్ష్మణబాపూజీ గారు చిన్న పరిశ్రమల మంత్రిగారుండి ఈ

రేడియో

బుధవారం, డిసెంబరు 12
శక 1884, మార్గశిర 21

విజయవాడ

557.1 మీ (540 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని (హై. కి), 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ, 7-30 లేటి వినోదం, 7-35 సి. కె. సరోజ, 8-0 ఆం. వా, 8-15 హిం. వా, 8-30 హైదరాబాద్ వార్తలు; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 రాష్ట్రగానం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హై. కి); 12-10 జానపద గేయాలు, 12-30 కార్మికులకు; 1-0 మహిళా సమాజం, 1-30 మణిమాల, 1-50 తె. వా, 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 గానసుధ; 7-45 లలిత సంగీతం; 8-0 నాటిక (మ. కి), 8-30 ఎ. వి. ఆర్. వాద్యబృందం, 8-55 ఆంగ్లమున, 9-0 ఆం. వా, 9-15 లలిత సంగీతం, 9-30 ప్రకటింపబడును, 9-45 ఛిల్లిసుండిరెళే, 10-00 సి. కె. సరోజ, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమవివరణ, 6-45 భక్తి రంజని: ప్రయాగ రంగబాన కీర్తనలు, 7-0 తె. వా, 7-15 సంగీత శిక్షణ (మ. కి); 7-30 రాగబహార్; 7-45 ఖయాల్, 8-0 ఆం. వా; 8-15 హిం. వా, 8-30 మి. వి. కనకదుర్గ, 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికులకు (మి. కి), 1-0 మహిళా సమాజం, 1-50 ఖయాల్, 1-50 తె. వా, 2-0 హై. మి. వలె, 2-10 ఉ. వా, 2-20 హై. మి. వలె, 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా, 6-15 కన్నడ శ్రోతలకు, 7-0 తె. వా, 7-15 ఆదాబ్ ఫర్దాబ్ [హిందీ ప్రసంగం] 7-30 శ్రోతలు కోరిన పాటలు, 8-0 నాటిక (మ. కి), 8-30 ఆంగ్లమున, 8-40 మి. వి. కనకదుర్గ; 8-55 ఆంగ్లమున; 9-0 ఆం వా, 9-15 ఉ. వా, 9-30 ప్రకటింపబడును, 9-45 ఆంగ్లమున; 10-00 ఖయాల్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - బి

69.42 మీ (3255 కిలోసై.)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-0 హై. ఎ.వలె, 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-40 హై ఎ.వలె, 12-10 కె ఆర్. పేము, కె. ఆర్. గోదావరి, 12-30 హై. ఎ. వలె, 2-00 వాతావరణ సూచన, కె ఆర్. పేము, కె ఆర్ గోదావరి, 2-30 సమాప్తి

60 12 మీ (4990 కిలోసై.)

సాయంత్రం: 6-0 హై. ఎ వలె, 6-15 గ్రామస్థులకు; 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు; 7-30 హై ఎ. వలె, 9-15 శాస్త్రీయ సంగీతం, 9-30 హై. ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)

60 98 మీ (4920 కిలోసై.)

ఉదయం: 6-45 సుంగళ్ గానం, 7-0 తె. వా; 7-15 వాద్యసంగీతం, 7-30 సు. ఎ. వలె, 8-0 ఆం. వా, 8-15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు (తమిళం), 12-30 సు. ఎ. వలె; 1-00 కదంబం, 1-30 ఆం. వా, 1-40 గీతసుధ, 1-50 తె. వా, 2-0 మధుర గీతం, 2-10 సు. ఎ. వలె, 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-0 ఆం. వా, 6-05 ప్రాంతీయ తెయిదిగళ్; 6-15 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6-25 కార్యక్రమ వివరణ [తమిళం] 6-30 కదంబం, 7-0 తె వా; 7-10 బృందగానం, 7-30 సంగీతమలు; 7-45 చర్చవేదిక - ఇది నిజమా, లోకాభిరామాయణము [మానసిక వత్తిడినితగ్గించె విరహాయుమార్గము - దర్శ] పొట్టాను పాయి ఆముద, యు వి. రాజలక్ష్మి, 8-0 నిజం నిద్రపోయింది [నాటిక] రచన: జి మూర్తిరావు, 8-30 సు ఎ వలె, 8-55 ఆంగ్లమున, 9-0 ఆం వా, 9-15 రూపకము [ఆంగ్లం], 9-30 ఆంగ్లమున, 9-45 ఛిల్లిసుండిరెళే; 10-00 పాశ్చాత్య సంగీతం, 10-35 సమాప్తి

విశాఖపట్నం, డిసెంబరు 6

విశాఖపట్నంలో ఆర్ యస్ యస్ వారు 4వ తేదీ సాయంత్రం పుర వీధులలో తమ బ్యాండుతో, యూనిఫారాలతో, కర్రలతో మౌనంగా ప్రదర్శన చేశారు. తమ బలప్రదర్శన నిమిత్తం వారు యిలా చేశారని యిక్కడ అనుకుంటున్నారు.

జిల్లాలలో నీటిపనరుల వర్గీకరణ

మరికొన్ని వివరాలు

హైదరాబాద్, డిసెంబరు 9

1962 ఆంధ్రప్రదేశ్ అదనపు భూమి శిస్తు విధింపు సెస్సు రివిజన్ సవరణ బిల్లులోని నాలుగవ క్లాజు క్రిందగల ఒకటి రెండు తరగతుల క్రిందకు వచ్చే నీటివనరులనుగూర్చి ప్రభుత్వము ప్రకటించింది.

[ఆ ప్రకటనలను నిన్న కొన్నిటిని ప్రచురించాం. నేడు మరికొన్నింటిని యిస్తున్నాం—సం.]

కరీంనగర్ జిల్లా: దిగువ సనిగేయ - సదిపెల్లి, బజ్జేల్ తాలూకా - కరీంనగర్ సాలిడేరేడ్ మూగాణి - 5,888 ఎకరాలు.

కర్నూలు జిల్లా: వరద రాజమ్మ చెరువు (కంభం చెరువు) కంభం - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి-5,242 ఎకరాలు. సాగయే మెరక-500 ఎకరాలు.

అనంతపురం జిల్లా: పెన్నార్ కుముద్వతి ప్రాజెక్టు - హిందూపూర్ - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి- 6,091 ఎకరాలు, సాగయే మెరక 385 ఎకరాలు పైరవానితిప్ప ప్రాజెక్టు-పైరవానితిప్ప, కర్నూలు దుర్గ తాలూకా - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 1,691 ఎకరాలు. సాగయే మెరక 5,628 ఎకరాలు. ఎగువ పెన్నార్ ప్రాజెక్టు-పీరూరు గ్రామంథర్మవరం తాలూకా-కర్నూలు సాలిడేరేడ్ మూగాణి 937 ఎకరాలు. సాగయ్యే మెరక 9,518 ఎకరాలు.

నిజామాబాద్ జిల్లా: పోచారం ప్రాజెక్టు-పోచారం, ఎల్లారెడ్డి తాలూకా-కర్నూలు సాలిడేరేడ్ మూగాణి 10,070 ఎకరాలు. సాగయే మెరక 628 ఎకరాలు

మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ సాగర్ ప్రాజెక్టు - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 12,645 ఎకరాలు.

కరీంనగర్ జిల్లా: మధిర ప్రాజెక్టు-నిర్మల్, నిర్మల్ తాలూకా-కర్నూలు సాలిడేరేడ్ మూగాణి-14,031 ఎకరాలు

వరంగల్ జిల్లా: రామప్ప ప్రాజెక్టు-ములుగు తాలూకా - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి-9,096 ఎకరాలు. లక్నవరం ప్రాజెక్టు - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి-9,439 ఎకరాలు పాకాల-నర్సంపేట తాలూకా-కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 8,182 ఎకరాలు.

మెదక్ జిల్లా: మహబూబ్ నగర్ ప్రాజెక్టు - మెదక్ - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 7126 ఎకరాలు, సాగయే మెరక - 1,112 ఎకరాలు.

నల్గొండ జిల్లా: అసిఫ్ నగర్ ప్రాజెక్టు, నాగారం, రామన్నపేట తాలూకా - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 7,452 ఎకరాలు. దిండి ప్రాజెక్టు - గుంథపల్లి, దేవరకొండ తాలూకా - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 11,628 ఎకరాలు.

పాకాల ప్రాజెక్టు - పెండ్లి పాలెం, దేవరకొండ తాలూకా కర్నూలు సాలిడేరేడ్ మూగాణి 15,298 ఎకరాలు, సాగయే మెరక - 108 ఎకరాలు

ఖమ్మం జిల్లా: వైరా ప్రాజెక్టు - సోమవరం, మధిర తాలూకా - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 18,503 ఎకరాలు, సాగయే మెరక - 1,063 ఎకరాలు. పాలేరు ప్రాజెక్టు - కాయితాలగూడెం, ఖమ్మం తాలూకా - కర్నూలు సాలిడేరేడ్ మూగాణి - 13,101 ఎకరాలు, సాగయే మెరక - 662 ఎకరాలు.

మూడవ తరగతి - నాలుగవ తరగతి

50 ఎకరాలు, ఆ పైన 5000 ఎకరాలలోపు ఆయకట్టుగల మూడవ తరగతి నీటి వనర్లు, యాభై ఎకరాలలోపు ఆయకట్టుగల నాల్గవతరగతి నీటివనర్లు క్రింద జిల్లాల వారీ వివరాలు క్రింద ఇవ్వబడ్డవి.

జిల్లాపేరు మూడవతరగతి నాల్గవతరగతి

	విస్తీర్ణం ఎకరాలు	విస్తీర్ణం ఎకరాలు
శ్రీకాకుళం	251851	184007
విశాఖపట్టణం	178018	160418
తూర్పుగోదావరి	67499	19588
పశ్చిమగోదావరి	69595	25140
కృష్ణా	115314	12516
గుంటూరు	21651	4510
నెల్లూరు	232339	12615
చిత్తూరు	156192	97584
కడప	65994	18319
కర్నూలు	14890	7625
అనంతపురం	139815	10544
హైదరాబాద్	45780	29558
నిజామాబాద్	—	18178
మహబూబ్ నగర్	168580	70583
కరీంనగర్	173878	87096
నల్గొండ	136914	76172
మెదక్	132602	59455
ఆదిలాబాద్	26016	12170
వరంగల్	169292	50340
ఖమ్మం	52697	47182

బీడీలారీలో దొంగతనం

మానుమాన్ జంక్షన్, డిసెంబరు 6

మొన్న తెల్లవారుఝామున, కృష్ణా జిల్లా విజయవల్లి, మానుమాన్ జంక్షనులమధ్య ఎల్గ్రాండ్ ట్రంకురోడ్డు - రాయపెల్లూరు నుండి నిడదవోలుకు బీడీలను తీసుకుపోతున్న లారీపై దొంగలు ఎక్కి రూ 800 లు విలువగల బీడీసంచులను దొంగిలించారు ఈ కోర్టు అధ్వాన్న స్థితిగా నుండుటవలన యీ విధంగా దొంగతనాలు జరుగుటకు వీలుపడిందని లారీవారు అంటున్నారు.

బీడీలు దొంగిలించిన వారిని గురించి లారీ డ్రైవరు వీరవల్లి పోలీసువారికి ఆ రాత్రి రిపోర్టు చేయగా వెంటనే పోలీసులు దొంగిలించబడినసొమ్మును, దొంగలను పట్టుకొని కేసు నమోదు చేశారు. (వి. వి.)

శ్రీఖైదీలచే 6 గ్రాముల బంగారం విరాళం

రాజమండ్రి, డిసెంబరు 8

రాజమండ్రి సెంట్రల్ జైలు శ్రీ ఖైదీలు రక్షణనిధికి సమర్పించిన 6 గ్రాముల బంగారం స్టేట్ బ్యాంకులో జమకట్టారు.

రామదాసు కో-ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్ వారు "కళాశేషాలు" నాటకాన్ని ప్రదర్శించి తద్వారా వచ్చిన మొత్తంలో మొదటిదఫా రూ 800 లు స్టేట్ బ్యాంకులో జమకట్టారు

గవర్నమెంట్ ట్రైనింగ్ కాలేజి సైన్సు టీచర్ సుందరప్పంతు వీరకేశలింగం హైస్కూలు విద్యార్థులు "లక్కీడిప్" ద్వారా సంపాదించిన రు. 21-25 లు రక్షణ నిధికి ఇచ్చారు.

రాజమండ్రి హాల్ చార్జీలో శ్రీమతి కాతా లక్ష్మీశర్మగారి అధ్యక్షతన మహిళా సమావేశం జరిగింది శ్రీమతులు అద్దేపల్లి విజేతానందదేవి, దాట్ల సత్యవతీరాజు, కె వి రత్నమ్మ, మొదలగు వారు చైనా దురాక్రమణను వివరించి, జాతీయ రక్షణనిధి సేకరణలో స్త్రీల కర్తవ్యాన్ని వివరించారు.

శ్రీమతులు బుంగం వెంకమ్మ ఒక బంగారు గొలుసును, హరోతా శాంతమ్మ 2 గాజులు, హరోతా భానుమతి, నండూరి విజయలక్ష్మి, రత్నా సారాయణమ్మ, కలబరిగి రత్నమ్మ, కలబరిగి సరోజినీదేవి, బంధవి సరస్వతీదేవి గార్లు చెరొక వుంగరం ఇచ్చారు.

నిజేదితా కిసోర్ విహార్ బాలలు రూ 10/- ఇచ్చారు. ఇంకా మరికొందరు బంగారువస్తువులు, కోళ్ళు, వాగ్దానాలు చేశారు.

గాతమీ జీవకారుణ్య విద్యార్థుల సంఘం వసూలు చేసిన రూ 501 లు రక్షణ నిధికి పంపారు శ్రీమతి మెండు గారి దేవి రామారావు (రాజమండ్రి) జీవకారుణ్య సంఘంద్వారా రు 200/- లు పంపారు.

శ్రీ బలభద్ర వెంకటరాజుగారు రు 116/-లు స్టేట్ బ్యాంకులో సమర్పించారు

రాజమండ్రి టెల్లం వర్తక సంఘం వారు రు 116 లు సమర్పించారు.

రాజమండ్రి రోటరీ క్లబ్బు వారు రు. 1000 లు యిచ్చారు.

శ్రీ కె యస్. రావు తనకు అల్లూరి సీతారామరాజు పోటీలో లభించిన రజత పాత్ర బహుమానాన్ని రక్షణ నిధికి ఇచ్చారు దానిని ధవళేశ్వరం డా పి వి సుబ్బారాయుడుగారు రు 175 లకు కొన్నారు.

రక్షణనిధి ఖాతాకు రాబడ్డాయి. ఈ మొత్తం స్టేటు బ్యాంకు (విజయవాడ) లో చెల్లింపబడింది.

కుంచేలు రు 500, చమలుండ రు 116, కోటపాడు రు 116, కొండపర్వ రు 116 ముక్కపాడు రు 116, మాగల్లు రు 10, లబోళ్ళపాడు రు 100, అడివి రావు పాడు రు 100, పోతులకడిపల్లి. రు 100 కన్నెపిడు రు 80, కొండూరు రు 50, సోమవరం (సం కా) రు 50, నూజివీడు అర్బన్ బ్యాంకు రు 50, గుర జాడ రు. 50, జేంపాడు రు 50, గోళ్ళమూడి రు 50, కొత్తపల్లి రు 50, కాణకంచి రు 50, వెంకటాపురం రు 35, గోపువానిపాలెం రు 25, దిగవల్లి రు 25 బత్తులవారిగూడెం రు 15.

వ్యక్తులు శ్రీయుతులు యు సుబ్బారావు రు 10, కె మోహనరావు రు 5, జి. వి. రత్నం రు 5, ఏ. రాధాకృష్ణారావు రు 5, టి కుటుంబశాస్త్రి రు 4.42, యం కోటేశ్వరరావు రు 4, కె ఉమామహేశ్వరరావు రు 4, సి హెచ్. భాస్కరరావు రు 3.90, కె బాలకృష్ణుడు రు. 3 70, యం. మధుసూదనరావు రు 3 66, పి. వి. సుబ్బారావు రు 3 51 కె కోటభాస్కరం రు 3 40, కె వెంకటేశ్వరరావు రు 3 38, జి ఆదినారాయణ రు 3-30, కె. యల్. నరసింహమూర్తి రు 3, సి. హెచ్. మధుసూదనరావు రు 2-93, కె కోటేశ్వరరావు రు 2, యం సత్యనారాయణ రు 1 97, యం. కె. డి. ప్రసాద రావు రు 2, లింగయ్య రు 1, మొత్తం రు 2009-17.

రక్షణ నిధికి శ్రీ కామాక్షి సువర్ణ రజత వస్తుసంఘం తరఫున . 299 లు, 45.875 గ్రాముల బంగారం ఇచ్చారు

ఇటీవల యిచ్చిన శ్రీ తుల్లపాటి కుటుంబరావు అధ్యక్షతన జరిగిన సంఘ సమావేశంలో దేశరక్షణకై అశువులనర్పించిన సైనికోద్యోగులకు జోహార్లర్పిస్తూ, నెహరూ ప్రభుత్వాన్ని బలపరుస్తూ ప్రతి విశ్వకర్మ దేశరక్షణకృషిలో పాల్గొనాలని విజ్ఞప్తిచేస్తూ తీర్మానాలు చేశారు

బంగారం బాండ్ల రూపంలో సేకరించుటకల్లనూ, నగల న్యాయపరం కావటం బద్ధం చేయు ఆర్డినెన్సు వుండటంవలననూ వృత్తి పన్ను గిల్లిపోయి ఆంధ్రప్రదేశ్‌లోని కలవని చెప్పారు.

స్వయం

బాధ్యతా రహితులకు విరాళాలివ్వకండి

రాజమండ్రి పౌర రక్షణ కమిటీ సమావేశమై "అత్యవసర నిధి వసూళ్లు" ఆపు చేయాలనీ, ముఖ్య కేంద్రాలలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలనీ తీర్మానించింది.

జాతీయ రక్షణనిధిపట్ల ప్రజానీకం ప్రదర్శించే దేశభక్తిని, త్యాగాలనీ వినియోగించుకుని బాధ్యతా రహిత వ్యక్తులు విరాళాలు వసూలు చేయుచున్నారు అలాంటివారిని నమ్మవద్దని, రక్షణసంఘం అనుమతి పొందిన వారికి మాత్రమే విరాళాలిచ్చి, రక్షణసంఘ ముద్రతో రసీదులు పొందాలని, జిల్లాలోని వివిధ స్టేట్ బ్యాంక్ శాఖలు, రాజమండ్రిలో కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులు, సెంట్రల్ బ్యాంకు విరాళాలను స్వీకరిస్తాయి, కాబట్టి విరాళాలను పత్రము పద్ధతిలో ఇవ్వాలని వారు తమ తీర్మానంలో కోరారు. (వి. వి)

మైలవరం

కృష్ణాజిల్లా మైలవరం జిల్లా పరిషత్తు హైస్కూలులోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర సిబ్బంది కలిసి రు 350 లు పంపిచారు.

పర్కాల

జాతీయ రక్షణ నిధికై పర్కాల పౌరులు తమకున్న ప్రాతరయిందు ఒక పోటీ లు పెట్టి రూ. 630 లు వసూలు వసూలు చేశారు డాక్టరు కె రాజమౌళి (కిమ్యా) గారు తమ చేతి గడియారము శ్రీ దత్తాత్రేయుగారు తన వేలి ఉంగరము విరాళి మిచ్చారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు విరాళాలు వసూలుచేసి రక్షణ నిధికి గాను ఇచ్చారు. మరియు తమ జేబు కలములను విరాళములుగా యిచ్చారు ఆ కలములను వేలము చేయగా రూ 88-80 న. పైసలు వచ్చింది. ఒక అంధుడు 10 న పైసలు యిచ్చాడు

ఒంగోలు

ఒంగోలు డిస్ట్రిక్ట్ కోర్టు సాఖ వారు ఇంపీరియల్ బ్యాంకులో రు 90 లు జమ కట్టినారు ఎడిషనల్ మునసబ్ మేజిస్ట్రేటు కోర్టు (ఒంగోలు) సాఖ వారు ఒకరోజు జీతం రక్షణనిధికి పంపినారు.

విజయవాడ సెంట్రల్ బ్యాంకు కృషి

విజయవాడ - కో - ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఏరియాలోని సహకార సంఘములు, జాతీయ రక్షణనిధికి యిచ్చిన విరాళములు (ఈ బ్యాంకు ఏరియాలోని వివిధ సంఘములు నుండి జాతీయ రక్షణనిధికి క్రింద నవంబరు 29 వరకు విరాళమిచ్చిన మొత్తములు రు 7815 14 లు) తర్వాతి ఆ తేదీనుండి యీ రోజు వరకు యింకను యీ క్రింది సంఘములు యీ బ్యాంకు ఉద్యోగులు నుండి విరాళముగా రు 2009-17 లు బ్యాంకులోని జాతీయ

రైతులకు డిసెంబరు నెల సూచనలు

హేమంత ఋతువులోకి ప్రవేశిస్తూ హిమగిరులను తలదన్నుకుంటూ దేశాన్ని ఆహారరీత్యా సమృద్ధం చేయడానికి సన్నద్ధులవుతూ వున్న రైతాంగం కాలు కాయకూ మూసి పైరు సంగతి ఆలోచిస్తూనే కాస్త చెక్కలో ఏమి పండించాలో ఆలోచింపవలసిన తరుణమిది.

శనగపైరు

ఈ నెలాఖరువరకు శనగ విత్తవచ్చు రబీపంట కాయలో ఇది ఆంధ్రలో 2 లక్షల 60 వేల ఎకరాలలో సాగవుతూ వుంది. మీ ప్రాంతపు వ్యవసాయోద్యోగుల నడిగి మేలురకం విత్తనమే దొరికేలా కుండి శనగ బాగా పెరిగి ఫలించాలంటే తక్కిన కాయధాన్యాలంటె నేలను పదును నిల్చునట్లు హెచ్చు శ్రద్ధతో సాగు చేయాలి నేలను 9 అంగుళములలోతు దున్నితే బాగా పైరవుతుంది ఎకరాకు 40-60 పౌనుల విత్తనం పడుతుంది విత్తడం ఆలస్యమయ్యే కొద్దీ హెచ్చు విత్తనం వేయాలి. శనగపైరు నల నేలలందలి కొద్ది పాటి తేమను ఉపయోగించుకొని పెరుగుతుంది. మొక్కలు కొంతవరకు దిగిన పిమ్మట తలలు గుంచితే ఎక్కువ రెమ్మలు పెట్టి హెచ్చుగా కాస్తుంది.

చెరకు సాగు

కొత్తగా చెరకు వేయడానికి నేలను తయారు చేసుకోవాలి.

చెరకు పైరు పక్కనికి వచ్చిందా లేదా చూచి తోటలు కొట్టడం ఆరంభించాలి.

ఫ్యాక్టరీకి చెరకు పంపేటప్పుడు తోటకొట్టిన 24 గంటలలోగా పండును ఫ్యాక్టరీకి చేర్చితే సమం వుండదు

కార్బితోటలు ముందుగా పక్కనికి వచ్చు రకాలు దెబ్బతీయకుండుటకు అనువుగా వుంటాయి

శ్రేష్ఠమైన చోడిరకం

మద్రాసురాష్ట్రంలో కోటరకం రాగి కొత్తగా పెరుగు చేయబడుతూవుంది దీని రెల్లు పొడవుగా, కంకులచివర్లు వంకలు తిరిగి వుంటాయి. గింజ తెలుపు ఎకరాకు 1800 పౌనుల ధాన్యం రాలుతుంది. ఆకు వేల పౌనుల దంటు అవుతుంది. దీని సాగుచేయుటకు డిసెంబరులో తోటను సిద్ధంచేయాలి ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువుగాని 40 పౌనుల నత్రజని కూడా లభించేలా చేయాలి. ఇది దాదాపు నాట్లు వెల్లపంటు. గింజ పుష్కలమైన ఆహారం కలిగి వుంటుంది. తీనగింజలతో చేసే మాల్టు పిల్లలకు, రోగులకు బలవర్ధకమైనది. ఈ రకాన్ని సాగుచేయదలచుకున్న వారు విత్తనాలను మిల్లెట్ స్పెషలిస్టు, కోయంబత్తూరు నుంచి తెప్పించుకోవచ్చు.

ప్రత్తిసాగు

మాగాణిభూములలో చేసే ప్రత్తి పైరుకు పూర్వకృషి, విత్తడం డిసెంబరు, జనవరి నెలల్లో చేయాలి మొదటిసారి వరికోసిన తరువాత పదునువుండగానే కన్నమునకు రెండు మూడు విత్తులు జాటాలి. వరుసల మధ్య దూరం 24 అంగుళాలు మొక్కలమధ్య దూరం 9, 12 అంగుళాలుండాలి. జాటుటకు ముందు విత్తనాలను అగ్రోసాన్ జి యస్. మందులుగాని, లేదా పిరసాన్ మందుతోగాని కలపాలి బౌల్సు మందు 30 పౌనుల విత్తనానికి సరిపోతుంది.

మిరపతోటలు

ఈ తరుణంలో మిరపచెట్లు పెరుగుతేశ ముడ్డి తెగులు పడవచ్చు ఈ తెగులు ముదిరిన చెట్లు ఎర్రబడి ఆకులు రాలిపోతాయి. కాపు నిలిచిపోతుంది ఆకు అడుగున బూడిదరంగులో వుంటుంది ఈ తెగులును నివారించుటకు ఎప్పటికప్పుడు పొడిచి ఎకరాకు 1 కి. 20 పౌనుల చొప్పున మందు పనుచూపుతుంది. తెగులు కొంతవరకు దిగిన పిమ్మట తలలు గుంచితే ఎక్కువ రెమ్మలు పెట్టి హెచ్చుగా కాస్తుంది.

అరటిసాగు

ఈ నెలలో తోటాలపు అరటిచెట్లు వేయడం ప్రారంభించవచ్చు అరటిచెట్లు కాపు ఈ నెలతో ముగుస్తుంది ప్రక్కపిలకలను తీసివేసి ఆకేసు అడుగులోకి చొచ్చిన ప్రతి మొక్కకు ఒకపిలక వుంచాలి.

పసుపుసాగు

పసుపు తోటలకు పది రోజులకొకమారు తడి పెట్టాలి కలుపు పట్టితే తీసివెయ్యాలి ఇది ఊటసాగే సమయం

పొగతోటలలో

వర్జీనియా పొగ మొక్కలు మంగళగిరి పెరిగే కాలమిది నేల బట్టిదడుసుకుపోకుండా గోర్రుతో ఎడసేద్యంచేసి, నారలితో రెండువైపులా దున్నాలి. ఇది మళ్లె మొక్కలు మెలిచే సమయం కాబట్టి తోటను కనిపెట్టి వుండాలి ఈ మొక్కలు పొగ మొక్కల పేళ్ళమీద బడుతుంటే పిచికారీ పాలాన్ని తీసుకుంటాయి పిచికారితో పీకకగలిగితే పీకి పోతే గింజ కట్టి పొలమంతటా వ్యాపిస్తాయి

ముడతె, సీతాఫలపు తెగుళ్ళు తగిలిన మొక్కలను వెంటనే పీకివేయాలి వీటిని అంటుకున్న చేతులతో నుంచి మొక్కలను తాకరాదు

నుట్టి (గుల) ఆకులను తొలగించాలి. ఇవి చల్ల తెగులు కారకమవుతాయి.

పొగతోటలు ఆరినవెంటనే చేతితో నొక్కుతవ్వాలి. తేలిపోతే నేల తీటలు తీసి మొక్కల వేళ్లు బైట పడతాయి.

మామిడితోటలు

ఈ నెలనుంచి మామిడి చెట్లు పూత పూయడం ప్రారంభిస్తాయి పూతకు పట్టే తెగుళ్ళను, చీడలను అరికట్టాలంటే 50 శాతం డి. డి. టి. గుట్టాలి కాండములను తరచు పరిశీలించి వాటిని తొలిదశ పుడుగులున్నాయేమోచూడాలి వుంటే రంధ్రాలుండకుండా లోపలికి డిసెన్ నూనె పోసి వాటిని నుట్టితో గాని, సిమెంటుతో గాని పూడ్చివేయాలి

తేతమామిడి మొక్కల తలలను కొట్టివేసే పుడుగును నాశనం చేయడానికి ఒక పౌను "గ్యుసరాల్ 660" మూడు పౌనుల నీటిలో కలిపి గంధకపు పొడిని, నూరు గ్యాలనుల నీటిలో కలిపి ఆ ద్రావణాన్ని మూడు వారాలకొకమారు చొప్పున పిచికారి చెయ్యాలి ఇందువల్ల మామిడిచెట్లకు ఎర్రచీడ రాకుండా పట్టుపు దిచ్చిన రెమ్మల చివర్లను కత్తిరించి తగలబెట్టాలి కత్తిరించిన చివర్లకు పూసకట్టులనుకూడా కత్తిరించి వేయాలి

కొత్తగావేసే తోటలలో చెరకుపుల్లలు దొడవుంటే, వాటికుమరులోవున్న నుట్టిని 0 2 శాతం డి. డి. టి. ద్రావణంతో బాగా తడపాలి నీటిపోత పోసేటప్పుడు చేదిత్తులపిండి కలిపి పోయడం మంచిది

కర్పూరపంటకు

కర్పూరపంటకు డిసెంబరు చివరి నుంచే నీటితీరుములు పాదులు తయారు చేస్తూ పోవాలి నదులలో నీరు తగ్గి నప్పుడు ఇసుక భూములలో దీనిని వేసవి ముందు విరివిగా పెంచుతారు సుమారు 40-50 అడుగుల పొడవున అడుగు చెమ్మను బట్టి తగు లోతున - అంటే చేతుకు చెమ్మ తగిలేటట్టు, నీరుపైకి ఊరకుండా గాడులు త్రవ్వాలి. ఈ గాడుల మధ్య 4-6 అడుగుల తీగ పాదే దూరం వుంచాలి. (వి వి ఎ ఆర్.)

సింగనమల సమితిలో జాతీయ రక్షణనిధి విరాళాలు

అనంతపురం, డిసెంబరు 6

అనంతపురం జిల్లా సింగనమల పౌర రక్షణ సంఘానికి జిల్లా కలెక్టరు శ్రీ సుబ్బరత్నం గారు చెయ్యి ప్రారంభోత్సవము చేశారు. శ్రీ ఎగువది దితింబర రెడ్డి ఎం. ఎల్. ఏ గారు అధ్యక్షత వహించారు. అక్కడుండి విరాళములు యిచ్చారు. సమితి సభ్యుడు శ్రీ చియ్యేడు టి. వెంకటరెడ్డిగారు తన చేతికున్న బంగారు పోగులను యిచ్చారు అక్కడుండి చేతి ఉంగరాలను తీసి యిచ్చిరి డాక్టరు భవానీ సింగ్ గారు కేడిమోలా పెట్టుకు ఇచ్చారు. సమితి అధ్యక్షుడు శ్రీ టి. కె. ఆదినారాయణరెడ్డిగారు పూలమాలను వేశారు వేయగా శ్రీ పి వారాయణరెడ్డిగారు రూ 116లకు కొన్నారు. (సింగనమల సమితి యింతవరకు కొక్కిలి రూ 4531-00, బంగారం 50 గ్రాములు, ఒక కేడియో పెట్టు విరాళముగా కలెక్టరు గారికి సమర్పించారు.)

వివరాలు: శ్రీయుతులు బి. కాశిరెడ్డి - కొత్రపాడు రు 116, పి. మనూర్ సాహెబ్ - (సింగనమల) రు 66, పి సుబ్రహ్మణ్యం - (సింగనమల) రు 116, టి ఈశ్వరరెడ్డి - (తరిమెల) రు 116, యం. ఆదినారాయణరెడ్డి - (సలంచెరువు) రు 116, నీలం ప్రభాకరరెడ్డి అడ్వొకేట్ - (ఇల్లూరు) రు 116, టి ఆదినారాయణరెడ్డి - (పూలకుంట) రు 116, యం. సుబ్బరాయుడు - (అగ్రహారం), రు 116, యం. అనంతగిరిరెడ్డి (జంబులదిన్నె) రు 58, జి. నారాయణరెడ్డి (ఉల్లికల్లు) రు 58, పాడరాళ్ళ లక్ష్మన్న (బుక్కరాయసముద్రం) రు 58, డి కేశవరెడ్డి (వెంకటాపురం) రు 58, ఎ. రంగప్ప (బుక్కరాయసముద్రం) రు 58, ఓ. రామస్వామి (అగ్రహారం) రు 58, టి. రాజశేఖర రెడ్డి (తరిమెల) రు 58, యం. లక్ష్మీకరెడ్డి (సలంచెరువు) రు 50, కె. నరసింహరెడ్డి (పూలకుంట) రు 50, ఎ బసవరాజు రు 50, చియ్యేడు వెంకటరెడ్డి రు 40, కర్నాటకం నారాయణ రు 41, కర్నాటకం వెంకటరమణప్ప (చియ్యేడు) రు. 40, గాదంశెట్టి పుల్లయ్య (చియ్యేడు) రు 40, రామచంద్రరావు (చియ్యేడు) రు 40, కె సత్యనారాయణ (సలంచెరువు) రు 35, మిడిడి మీల్స్ కంట్రాక్టర్లు రు 100, కె లక్ష్మయ్య (సింగనమల) రు 10, వి వెంకటనారాయణ రు 80, ఎ. ఓబిలేసు రు 30, యం. వెంకటశెట్టి రు 30, కడియాల చిన్న వెంకటప్ప 25, ఇ పోతప్ప 25, దుర్గం పాలాక్షప్ప 25, కె గోవిందరెడ్డి-ఓబన్నసిరి రు 20, ఇ. వెంకటయ్య రు 29, ఎ కరిబసప్ప-దుర్గం రు 25, మూరపాటి గుంటిరెడ్డి-చియ్యేడు రు 10, ఆకుతోటపల్లి మహబూబ్ సుబహాన్ రు 10, ఇటికలపల్లి రు 10, చియ్యేడు రు 10, బొందలేడు రు. 14, సమితి సిబ్బంది ఒక దినం జీతం రు 244, తి వేణుద్రప్ప (బుక్కరాయసముద్రం) రు 20, ఎ సి. రంగప్ప (బుక్కరాయసముద్రం) రు. 10, ఇ నారాయణప్ప (సింగనమల) రు 25, డి కృష్ణమూర్తి రు 5, యల్. సింగరప్ప రు 20, పి. గంగాధర్ రు 20, ఎ హనూమంతరప్ప రు 20, ఎ అళ్ళిత్తప్ప రు 20, కృష్ణప్ప అనంతపురం రు 80, గోవిందు శివశాంపురం రు 14, ఉంగరాలు యిచ్చిన వారు శ్రీయుతులు ఎ. నరసప్ప (వైస్ ప్రెసిడెంటు, సమితి) బి ఆదినార

సరిహద్దు సమస్యపై భారతదేశ వైఖరినిబలపరచండి

ఆసియా - ఆఫ్రికా దేశాలకు ఆసియా-ఆఫ్రికా సౌహార్ద సంఘ భారతశాఖ విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 10

భారత - చైనా సరిహద్దు వివాదం సమస్యపై భారతదేశ వైఖరిని, ఆసియా - ఆఫ్రికా సౌహార్ద సంఘ వివిధ దేశాల శాఖలన్నీ బలపరచాలని భారతీయశాఖ లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసింది

భారత-చైనా సరిహద్దువివాదంలో భారతదేశ వైఖరిని బలపరచవలసిందిగా, సెప్టెంబరు 8 నాటి స్థానాన్ని చైనాసేనలను పూర్తిగా ఉపసంహరించవలసిందిగా చైనాను డిమాండ్ చేయాలని, ఆఫ్రికా-ఆసియా సౌహార్ద సంఘ భారతీయ శాఖ, చైనాశాఖతో సహా ఆఫ్రికా-ఆసియా ప్రాంత పు శాఖలన్నింటికీ, విజ్ఞప్తి చేసింది.

ఆఫ్రికా - ఆసియా సౌహార్ద సంఘ భారతీయ శాఖ ఉపాధ్యక్షులు ప్రతిపాదించిన విధంగా చైనా అసహాయి ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా గోష్ఠిలో ఈ విధంగా వివరించారు:

"ఈ విజ్ఞప్తి పత్రాన్ని చైనానుండి తిరస్కరణ రాలేదు. సెప్టెంబరు 8 నాటి స్థానానికు చైనా సైన్యాలను ఉపసంహరించడ వలసిందిగా చైనాను డిమాండ్ చేయాలని, విజ్ఞప్తి చేసింది.

"భారత-చైనాల సరిహద్దు వివాదం పరిష్కారానికి కొలంబో సమావేశం ఒక సూత్రాన్ని రూపొందించగలదని ఆశిస్తున్నట్లుగా ఆయన చెప్పారు.

భారతదేశ విదేశవ్యవహారాలమంత్రిత్వ శాఖకు చెందిన చారిత్రక పరిశోధనా విభాగపు డైరెక్టరు శ్రీ యస్ గోపాల్ కూడా అదే విమానంలో కొలంబో వెళ్ళారు.

ప్రధాని నెహ్రూకు అశాంతి దక్షత నాయకులు యరానింగ్, సంత్ ఫతేసింగ్ గారలు కలుసుకొని సంభాషించారు.

విదేశాంగ విధానంపై వివాదాన్ని కట్టిపెట్టాలి

ద్రవిడమున్నేత్ర కజగం నాయకుని సూచన

మద్రాసు, డిసెంబరు 9

భారతదేశ విదేశాంగ విధానం గురించిన వివాదాన్ని యిక చూనివేయాలని ద్రవిడ మున్నేత్ర కజగం కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు అయిన శ్రీ అన్నాదురై చెడిక్కడ విద్యార్థుల సభలో మాట్లాడుతూ అన్నారు. ప్రధానికి సంపూర్ణ సహకారం యిస్తానని దేశమంతా ప్రతిజ్ఞ చేసివున్నారు. విభేదాలను లేకపోతే పోగొట్టడం తగదని అన్నారు అయితే అంతిమాత్రంచేత రాజకీయపార్టీలు ఇతర పార్టీ విధానాలకు తల ఒగ్గాలని కాదు అని అన్నాడురై అన్నారు.

కొలంబో సమావేశానికి ఘనా ప్రతినిధివర్గం

బొంబాయి, డిసెంబరు 9

కొలంబోలో ప్రారంభం కానున్న ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశానికి హాజరు కావడానికి, ఘనా ప్రతినిధి వర్గ నాయకుడూ, న్యాయశాఖా మంత్రి అయిన ఓ ఫోరి - అట్టా బొంబాయిమీదుగా కొలంబో వెళ్ళారు ఆ ప్రతినిధివర్గంలో ముగ్గురు సభ్యులున్నారు. ఆయన విమానాశ్రయంలో పి టి ఐ విలేకరి ఈ విధంగా వివరించారు.

"భారత-చైనాల మధ్య ఏర్పడిన ఘర్షణ సంతృప్తికరంగా పరిష్కారం చేసేటందుకు, సమావేశంలో తాను కొన్ని సూచనలు చేయనున్నా"నని చెప్పారు.

భారత-చైనాల సరిహద్దు వివాదం పరిష్కారానికి కొలంబో సమావేశం ఒక సూత్రాన్ని రూపొందించగలదని ఆశిస్తున్నట్లుగా ఆయన చెప్పారు.

భారతదేశ విదేశవ్యవహారాలమంత్రిత్వ శాఖకు చెందిన చారిత్రక పరిశోధనా విభాగపు డైరెక్టరు శ్రీ యస్ గోపాల్ కూడా అదే విమానంలో కొలంబో వెళ్ళారు.

తటస్థ విధానాన్ని వదిలే సమస్య లేదు

మద్రాసు సభలో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

మద్రాసు, డిసెంబరు 9

భారతదేశం తన తటస్థ విధానాన్ని వదలే సమస్య లేదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ మెరినాబీచ్‌లో జరిగిన ఒక బహిరంగసభలో ఉద్ఘాటించారు.

తటస్థ విధానం అంటే అన్ని దేశాలతో స్నేహంగా ఉండటమేనని, ఈ విధానమే భారత - చైనాసరిహద్దు వివాదంలో కమ్యూనిస్టుదేశాలను తటస్థంగా ఉంచిందనీ, భారతదేశం పట్ల చైనా అనుచరించిన దురాక్రమణ విధానాన్ని ఒక్క ఆల్బేనియా మాత్రమే పరిస్థించిందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు. తమిళ జాతీయుడు సుబ్రహ్మణ్య భారతి జయంత్యుత్సవాలలో ఒక భాగంగా ఈ సభ జరిగింది.

రంగు అద్దాల్లోంచి చూచే రాజాజీ!

పశ్చిమరాజ్య కూటమిలో చేరిపోవాలని దేశమంతా అనుకుంటూందట!

మద్రాసు, డిసెంబరు 9

తటస్థ విధానాన్ని ప్రధాని నెహ్రూ వదలిపెట్టాలనీ, తన అభిప్రాయం ప్రకారం దేశమంతా పశ్చిమ రాజ్యాలతో చేరిపోవాలని భావించుకుంటున్నదనీ స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీ శేడిక్కడ అన్నారు.

మిత్రరాజ్యాలు యిచ్చే సహాయం గురించి చెబుతూ ఈ సహాయాన్ని కృతజ్ఞతా భావంతో స్వీకరించాలనీ, ఇంతవరకు ముప్పైంది చాలా స్వల్పమేనని, ఇంకా ఎక్కువగా సహాయం తీసుకోవడం అవసరమనీ అన్నారు ఇచ్చిన సహాయాన్ని మనం తీసుకోవడ పద్ధతియాదనే యిచ్చే వారి మనస్తత్వం ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్

న్యూఢిల్లీ, డిసెంబరు 9

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి పార్థసారథి యిలాంటి ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు.

శ్రీ పార్థసారథి భారత - పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల సాయిలో ప్రాథమిక సంప్రతింపులు యేర్పాట్ల నిమిత్తం ప్రభుత్వంలో మాట్లాడటానికి యిక్కడకు వచ్చారు.

భారత-చైనా సరిహద్దుసమస్య తమకు ముఖ్యమైనదట

అమెరికా టెలివిజన్ గోష్ఠిలో హారిమన్ ప్రకటన

వాషింగ్‌టన్, డిసెంబరు 9

భారతదేశంపై చైనా జరిపిన దురాక్రమణ పశ్చిమ రాజ్యాలకు చాలా ముఖ్యమయినసమస్య అనీ, ఇందులో చైనాకు సరిహద్దు వివాదంతో పాటు మరొక పెద్ద కారణాలు వున్నాయనీ అమెరికా దూర ప్రాచ్య వ్యవహారాల సహాయ కార్యదర్శి అవెరెల్ హారిమన్ శేడిక్కడ అన్నారు.

ఆయన ఒక టెలివిజన్ ప్రోగ్రాంలో మాట్లాడుతూ, చైనా భారతదేశాన్ని బలహీనపర్చదలుచుకున్నదని, అందువలన ఆగ్నేయాసియాలో కొంత స్వేచ్ఛను సంపాదించుకో దలుచుకున్నదని అన్నారు.

"పశ్చిమ రాజ్యాలకు ఇది చాలాముఖ్య సమస్య అని నే ననుకుంటాను" అని హారిమన్ అన్నారు

"ఒక పరిష్కారం కనుగొనడం చాలా కష్టం అయినా పరిష్కారం చాలా అవసరం. కాబట్టి తొందరపడకుండా ఓపికతో ఒక పరిష్కారానికి రావాలని నే ననుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

భారత - చైనాల మధ్య వివాదాన్ని సరిదిద్దాలని సోవియట్ రష్యా మనం సూచిస్తే కృషి చేస్తున్నదని అనుకుంటున్నారా అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:

"వారేదో కృషి చేస్తున్నారన్న విషయం నాకు తెలియదు రష్యా వారు ఈ వివాదాన్ని సరిదిద్దడానికి ప్రయత్నించుతున్నారని అనుకోవడానికి సాక్ష్యాధారం ఏదీలేదు

"కొంతమందిఅలా అనుకుంటున్నారు. కాని రష్యావారేదో చేస్తున్నారని అనుకోడాని కే ఆధారం కనపడడంలేదు"

భారతదేశానికి వ్యతిరేకంగా చైనా జరిపిన దురాక్రమణను విమర్శించుకూ సోవియట్ మంత్రివర్గంలో పక్కుడైన కొస్లోవ్ ఇటలీలో మాట్లాడటం ఆసక్తి లేనిదే విధంగా వున్నదని హారిమన్ అన్నారు. ఈ విధంగా బహిరంగంగా విమర్శించడమన్నది జరగడం ఇదే మొదటిసారి.

క్యూబా సంక్షోభాన్ని పరిష్కరించినందుకు క్రుశ్చేవ్ వ్యక్తిగతంగా వ్యతిరేకంగా చైనా చేస్తున్న విమర్శలకు ఇది సమాధానం కావచ్చు.

సోవియట్ యూనియన్‌నుండి భారతదేశం సైనిక సహాయం తీసుకోనదానికి అమెరికా కేమయినా అభ్యంతరం వుంటుందా అని ప్రశ్నించగా, ఏమీకాదు అభ్యంతరము లేదని హారిమన్ సమాధానమిచ్చారు భారతదేశానికి రష్యా వాగ్దానం చేసిన 12 మిగ్ విమానాలకు, పెద్దగా పెరిగి విలువ ఏమీలేదని తాను భావిస్తున్నట్లు ఆయన తెలియజేశారు

చివరకు, రష్యాకు మధ్య వైరుధ్యం పొడమాలిందన్న దానిని ప్రస్తావించి, "వారు తిరిగి కలుసుకోకుండుటకు తోడ్పడే చర్యలే తీసుకోవడం మనం జాగ్రత్తపడాలి" అని ఆయన అన్నారు.

"ఇది మన ప్రయోజనాలకు, భారతదేశ ప్రయోజనాలకుకూడ ముఖ్యం. భారతదేశం సోవియట్ యూనియన్‌తో సాధ్యమయినంత స్నేహ సంబంధాలను కలిగివుండవలసి వుంటుంది. భారతదేశం రష్యాతో సంబంధాలను త్రెంచుకున్నట్లయితే, అది రష్యాను చైనావైపు తిరిగి నెట్టినట్లవుతుంది"

కొలంబో సమావేశ ఎజండాపై చర్చ

కొలంబో, డిసెంబరు 9

కొలంబో సమావేశంలో పాల్గొనునున్న ఆసియా ఆఫ్రికా దేశాల అధికారపక్షాలవారూ శనివారం సాయంత్రం ఇక్కడ రహస్యంగా సమావేశమయ్యారు. రేపు ఉదయం ఎనిగంటలకు ఇక్కడ ప్రారంభం కానున్న సమావేశపు లక్ష్యాలు ఎజండా ఖరారు చేసేటందుకు ఈ సమావేశం జరిగింది.

కొలంబో సమావేశం సెనేట్ హాలులో జరుగనున్నది సెనేట్ హాలులో ఇంతకు ముందు రెండు అంతర్జాతీయ సమావేశాలు జరిగాయి మొదటిది కొలంబో రాజ్యాల సమావేశం ఈ సమావేశం కొలంబో పథకం రూపొందించబడింది రెండవది ఆసియా ప్రధానమంత్రుల సమావేశం దీని ఫలితంగా దక్షిణాఫ్రికాయిన కాంగ్ సమావేశం జరిగింది

రేపటి ఉదయం పదిగంటలకు ఆసియాఆఫ్రికా దేశాలకు చెందిన సమావేశం యాభయియుండు ప్రతినిధులు సెనేట్ హాలులో సమావేశం కానున్నారు. ప్రతినిధివర్గ నాయకులు ప్రారంభోపన్యాసాలు చేస్తారు.

నేటి రాత్రి ఇక్కడకు రానున్న ఘనా ప్రతినిధివర్గం మినహా, మిగతా ప్రతినిధివర్గాలన్నీ, అనగా బర్మా, కాంబోడియా, ఇండోనేషియా వగైరా ఆఫ్రో ఆసియన్ ప్రతినిధి వర్గాలు యిప్పటికే కొలంబో చేరుకున్నాయి

సమస్యను ఎలా పరిష్కరించాలి అన్న సమస్యపై తాము మనస్సులోనే ఎటువంటి అభిప్రాయాలు పెట్టుకొని రావడంలేదని ప్రతినిధివర్గ నాయకులు ప్రకటనలు చేశారు

ధర్మ సూచన

అందరికంటే ముందు కొలంబో చేరుకున్న కాంబోడియా ప్రతినిధివర్గ నాయకుడు సిహనౌక్ ఒక ప్రకటన చేస్తూ చైనా - భారతదేశాల మధ్య పరిష్కారానికి దారితీసేలా చేయడమే సమావేశ లక్ష్యమన్నారు, భారత-చైనా దేశాలు రెండు స్నేహపూర్వకంగా సమావేశం కావాలి చర్చలు విజ్ఞతాయుతమయ్యేందుకు అత్యంత అవసరమయిన పరస్పర సహనం చూపించాలి అన్నారు.

"పశ్చిమ రాజ్యాలకు ఇది చాలముఖ్య సమస్య అని నే ననుకుంటాను" అని హారిమన్ అన్నారు

"ఒక పరిష్కారం కనుగొనడం చాలా కష్టం అయినా పరిష్కారం చాలా అవసరం. కాబట్టి తొందరపడకుండా ఓపికతో ఒక పరిష్కారానికి రావాలని నే ననుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

యుద్ధ విరమణ జరగాలని, భారత ప్రభుత్వం ఒప్పుకుంటుందా? ఒప్పుకొనదా?

1959 నవంబరు 7 వ తేదీన, సాక్ష్యాత్తు అధికారపూర్వక రేఖకు 20 కిలోమీటర్ల (12½ మైళ్ళు) వెనక్కు తగ్గి, ఘర్షణలు జరుగకుండా చూసేందుకు భారత ప్రభుత్వం అంగీకరించుకుంటా లేదా?

ఇరుపక్షాల ఉపసంహరణకు, నిష్పాక్షప్రాంతాన్ని ఏర్పరచ సమస్యకు గడ్డి కేంద్రాల ఏర్పాటుకు, పటుబడ్డ వారిని తిరిగి పంపే విషయానికి సంబంధించి ఇరుపక్షాల అభిప్రాయాలు సమావేశమయి చర్చించడానికి భారతదేశం సంసిద్ధత తెలియజేస్తుందా లేదా?

నవంబరు 21 వ తేదీని యుద్ధవిరమణ చేస్తూ చైనా చేసిన ప్రతిపాదనలను గురించి మరింత వివరణ కోరుతూ భారత ప్రభుత్వం నవంబరు 80 వ తేదీన పంపిన మెమొరాండానికి సమాధానంగా చైనావారు ఈ మెమొరాండం పంపిదుకున్నారు చైనా ప్రతిపాదనలలో అస్పష్టంగా ఏమీలేదని ఇందులో తెలియజేశారు.

చైనా చొరవతో తీసుకున్న చర్యలకు ప్రతిచర్యలతీసుకొనడానికి జాప్యం

తమ ప్రతిపాదనలకు ఖచ్చితమైన జవాబు కావాలని చైనా లేఖ

పెకింగ్, డిసెంబరు 9

సరిహద్దు వివాదంపై చైనా చేసిన యుద్ధవిరమణ, సంప్రదింపుల ప్రతిపాదనలను గురించి భారతదేశం ఒక స్పష్టమయిన, ఖచ్చితమయిన జవాబు ఇవ్వవలసినదిగా చైనా ప్రభుత్వం పేరు విజ్ఞప్తి చేసింది.

చైనా విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఇక్కడ భారత రాయబార కార్యాలయానికి అందజేసిన ఒక మెమొరాండంలో ఈ కింది యూడు ప్రశ్నలను అడిగారని సిన్‌హువా వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

యుద్ధ విరమణ జరగాలని, భారత ప్రభుత్వం ఒప్పుకుంటుందా? ఒప్పుకొనదా?

1959 నవంబరు 7 వ తేదీన, సాక్ష్యాత్తు అధికారపూర్వక రేఖకు 20 కిలోమీటర్ల (12½ మైళ్ళు) వెనక్కు తగ్గి, ఘర్షణలు జరుగకుండా చూసేందుకు భారత ప్రభుత్వం అంగీకరించుకుంటా లేదా?

ఇరుపక్షాల ఉపసంహరణకు, నిష్పాక్షప్రాంతాన్ని ఏర్పరచ సమస్యకు గడ్డి కేంద్రాల ఏర్పాటుకు, పటుబడ్డ వారిని తిరిగి పంపే విషయానికి సంబంధించి ఇరుపక్షాల అభిప్రాయాలు సమావేశమయి చర్చించడానికి భారతదేశం సంసిద్ధత తెలియజేస్తుందా' లేదా?

నవంబరు 21 వ తేదీని యుద్ధవిరమణ చేస్తూ చైనా చేసిన ప్రతిపాదనలనుగురించి మరింత వివరణ కోరుతూ భారత ప్రభుత్వం నవంబరు 80 వ తేదీన పంపిన మెమొరాండానికి సమాధానంగా చైనావారు ఈ మెమొరాండం పంపిదుకున్నారు చైనా ప్రతిపాదనలలో అస్పష్టంగా ఏమీలేదని ఇందులో తెలియజేశారు.

చైనా చొరవతో తీసుకున్న చర్యలకు ప్రతిచర్యలతీసుకొనడానికి జాప్యం చేసే ఉద్దేశ్యంతోటే భారతదేశం పదే పదే వివరణలు కోరుతున్నదని ప్రకటించారు.

ఆ మెమొరాండంలో ఇంకా యిలా వున్నది.

"నిజంగా అస్పష్టంగావున్నది భారత దేశపు వైఖరేనని ఎత్తి చెప్పరలసివున్నది నూటి సమాధానం చెప్పకుండా భారత ప్రభుత్వం కాలాంతరిస్తూ వుండాలని అనేక ప్రశ్నలు భారత ప్రభుత్వం ముందున్నాయి" అటువైన యూడు ప్రశ్నలను స్పష్టంగా వేసి వాటికి స్పష్టమయిన నిర్దిష్టమయిన సమాధానం చెప్పవలసినదిగా కోరారు.

చైనా సరిహద్దదాలపై భారత సైన్యాలు, విమానాలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నాయని వారు ఆరోపించుకున్నారు

ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో మెక్ మాహాన్ రేఖపున్న ప్రాంతాన్ని గురించి భారతదేశంకీడులాడుతున్నదనితన్నారు.

"1959 నవంబరు 7 వ తేదీన సాక్ష్యాత్తు అధికారపూర్వక రేఖ సాంప్రదాయిక సరిహద్దును బలపరచకుండా గ్రోసివేసే, చైనాభూభాగాలలో పెద్దప్రాంతాలను భారతదేశం ఆక్రమించుకున్న తరువాత ఏర్పడిన రేఖ

"ఇరుపక్షాల సైనికులు ఉపసంహరించుకొని విడిపడటానికి ఈ రేఖను ఆధారంగా తీసుకోవాలనే ప్రతిపాదనను మళ్ళీ చేయడంలోనే చైనా ఇప్పటికే కొప్పు సహనాన్ని సౌహార్దాన్ని ప్రదర్శించింది.

"ఈ రేఖ ఇరుపక్షాల మధ్య అంతిమ సరిహద్దు కాబోవడం లేదన్న దానిని చెప్పనవసిన అవసరం లేదు"

కాబట్టి చైనా ఇలా ప్రతిపాదించుతున్నది

ఇరుపక్షాలవారు సరిహద్దుపై వున్న వివాదాన్ని ప్రసుతానికి వాయిదా వేసుకోవాలి ఈ సరిహద్దును నిర్ణయించడం పెకింగ్ వార్త.

శ్రీమతి లక్ష్మీమీనన్ మాటలకు ఆక్షేపణ

చైనావారు తమ సేనల్ని ఉపసంహరించుకున్న తరువాత, భారతసేనలు మాక్ మాహాన్ రేఖవరకుమందుకు వెళతాయని, భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ కొలంబోలో తన సెలవాలుగవ రోజేనని అన్న మాటలను చైనాప్రభుత్వం తన మెమొరాండంలో ప్రస్తావించింది తన యుద్ధ విరమణ ప్రతిపాదనలకు తృణీకార మూపాంగా చైనా పరిణమించే చర్యలలో ఇదొకటి గలదని ఈ మెమొరాండంలో సూచించారు అటువంటి పరిస్థితిలో "ఆత్మరక్షణకై ఎదురుదెబ్బతీసే"హక్కు చైనాకు ఉంటుందనికూడా అన్నారు.

చైనా ప్రతిపాదనలకు "భారత ప్రభుత్వపు సాధికార సమాధానాన్ని శ్రీమతి లక్ష్మీమీనన్ మాటలు ప్రతిబింబిస్తున్నాయా" అనేది భారత ప్రభుత్వం స్పష్టం చేయడం అవసరం అని, చైనా ప్రభుత్వం ఈ మెమొరాండంలోతెలిపింది.

యుద్ధవిరమణ జరిగినది మొదలు భారత సైన్యమూ, విమానాలూ కవ్వింపు చర్యలు సాగిస్తున్నాయని ఇందులో ఆరోపించారు. "తమ సైనికులు కవ్వింపు చర్యలను ఇకముందుకూడా కొనసాగించదలచుకున్నారేమో భారత ప్రభుత్వం ఇప్పటికు స్వయం చేయదలచుకుంది" అని ఈ మెమొరాండంలో తెలిపారు.

పత్రికలలో పతాకశీర్షికలు

1962 సెప్టెంబరు ఎనిమిదవ తేదీ నాటికి చైనా సేనలు ఉపసంహరించుకోవాలని భారత ప్రభుత్వం చేసిన ప్రతిపాదన తరువాత ఎంత మాత్రమూ అంగీకారం కాదని చైనా విదేశాంగశాఖ చేసిన ప్రకటనను చైనా పత్రికలన్నీ పేరు పతాకశీర్షికలతో ప్రచురించాయని సిన్‌హువా వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

కిటాళ్ ప్రధాన మంత్రి అయిన శ్రీమతి పిరిమోవోధందాను జాయిశేక్, చౌ-ఎన్-లై-కు సందేశం పంపించుతూ సౌహార్ద సంఘ స్థాపనలు ఆరంభానికి, చైనా ప్రభుత్వం గాని, ప్రజలు గాని ఏమాత్రం ఇష్టపడరని తెలియజేశారు.

ఆఫ్రికా - ఆసియా దేశాల సౌభ్రాతృత్వాన్ని నిలుపరించి, పోరాటానికు చైనా యెల్లప్పుడు కృషి చేస్తూవున్నదని తెలియజేస్తూ, సమావేశం విజయవంతం కావాలని చైనాప్రభుత్వం హృదయపూర్వకంగా కాంక్షించుతున్నదని అన్నారు.

విభేదాలపై చర్చకు చైనా పార్టీ సమ్మతి

అంతర్జాతీయ కమ్యూనిస్టు సమావేశం జరగాలని ఇటలీ పార్టీ మహాసభకు లేఖ

రోమ్, డిసెంబరు 9

విభేదాలను గురించి చర్చించుకొనేటందుకు అన్ని కమ్యూనిస్టుపార్టీలు కలసి అంతర్జాతీయ సంప్రదింపులు ప్రారంభించాలని చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించుతున్నది

ప్రాగ్‌నుండివచ్చిన ఈవార్తను ఇటలీ కమ్యూనిస్టుపార్టీ పత్రిక యూనిటా శనివారం ప్రకటించింది.

నిన్నటితో ప్రాగ్‌లో అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ మహాసభకుపంపిన ఒక ఉత్తరంలో చైనా పేర్కొన్న ఈ ప్రతిపాదన వున్నది మహాసభ ముగింపు సమావేశంలో చెకోస్లోవేకియా అధ్యక్షులు ఆంటోనిన్ నొవోట్నీ, ఈ ఉత్తరంలోని కొన్ని భాగాలను చదివి వినిపించారు.

ఇతర దేశాల ప్రతినిధులకు కూడా లేఖలు

చెకోస్లోవేకియా పార్టీకి పంపిన లేఖ ప్రకటనలు, మహాసభలో పాల్గొన్న ఇతర దేశాల సౌహార్ద ప్రతినిధులకు కూడా చైనావారు అందజేశారు.

ఆల్బేనియాపార్టీ నాయకులపై దాడి జరుపడంద్వారా చెకోస్లోవేకియాపార్టీ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికను ప్రోత్సహించి పెంచుతున్నదని చైనావారు ఈ లేఖలో ఆరోపించారు

సోవియట్ పార్టీకి జెకోస్లోవేకియా పార్టీ అభినందనలేఖ

క్యూబా సమస్యపై అణుయుద్ధం రాకుండా నివారించినందుకు సోవియట్‌కీ, వ్యక్తిగతంగా ప్రధాని క్రుశ్చేవ్‌కీ అభినందిస్తూ, చెకోస్లోవేకియా పార్టీ మహాసభ సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి ఒక లేఖ పంపింది.

'ప్రావ్దా' సంపాదకీయం

మాస్కో, డిసెంబరు 9

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికను కలిగించే ఆల్బేనియా నాయకుల ధోరణి, ఆ ధోరణి బలపడుతూన్న ఇతర కమ్యూనిస్టు పార్టీలనూ ఖండనూ బలపరుచూ, హంగరీ, చెకోస్లోవేకియా, ఇటలీ కమ్యూనిస్టుపార్టీల మహాసభలలో వ్యక్తమయిన భావాలను ప్రశంసించి, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' నిన్న ఒక సంపాదకీయంలో ఇలా రాసింది

"ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికను కలిగించే ఆల్బేనియా నాయకులు బలపరిచేవారు, మార్క్సిస్ట్-లెనినిస్టు పార్టీల సర్వసాధారణంగా ఆమోదిస్తున్న సంస్థాపక సూత్రాలను ఉల్లంఘిస్తున్నారు". అని చెప్పారు.

కొలంబో సమావేశానికి చౌ-ఎన్-లై శుభాకాంక్షలు

పెకింగ్, డిసెంబరు 9

కొలంబోలో రేపు ప్రారంభం కానున్న ఆసియ ఆఫ్రికా దేశాల సమావేశానికి చైనా ప్రధానమంత్రి చౌ ఎన్-లై శుభాకాంక్షలను పంపించారని సిన్‌హువా వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

కిటాళ్ ప్రధాన మంత్రి అయిన శ్రీమతి పిరిమోవోధందాను జాయిశేక్, చౌ-ఎన్-లై-కు సందేశం పంపించుతూ సౌహార్ద సంఘ స్థాపనలు ఆరంభానికి, చైనా ప్రభుత్వం గాని, ప్రజలు గాని ఏమాత్రం ఇష్టపడరని తెలియజేశారు.

ఆఫ్రికా - ఆసియా దేశాల సౌభ్రాతృత్వాన్ని నిలుపరించి, పోరాటానికు చైనా యెల్లప్పుడు కృషి చేస్తూవున్నదని తెలియజేస్తూ, సమావేశం విజయవంతం కావాలని చైనాప్రభుత్వం హృదయపూర్వకంగా కాంక్షించుతున్నదని అన్నారు.

గాల్ బ్రెయిత్ లడక్ సందర్శన

జమ్మూ, డిసెంబరు 9

భారతదేశంలో అమెరికా రాయబారి జె. కె. గాల్ బ్రెయిత్ నిన్న లడక్ పర్వతప్రాంతాలలో సీనియర్ సైనికోద్యోగులను కలుసుకున్నారు

గాల్ బ్రెయిత్ వెంట పంజాబు ముఖ్యమంత్రి కైరాన్, రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా పంజాబుమంత్రి రణవీర్ సింగ్‌లు కూడా వెళ్ళారు.

లడక్‌లో భారతసైనికులు చాలా ఉత్సాహంగా ఉన్నందుకు వారు సంతృప్తి చెందారు.

సైనికుల అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించినందులకు వారిని ప్రశంసించారు మరి ఎంచిన, లేదా అంగవిక్షతులైన సైనికుల కుటుంబాలకు ఘనమైన పింఛనులు యివ్వనున్నారు.

సుఖాడియా సైనికుల సమావేశంలో ప్రసంగిస్తూ, శిఖర, లడక్ ప్రాంతాల్లో పోరాడుతూ, ఎంతమంది సైనికులు దళాలకు ఎక్కువ భూమిని కేటాయిస్తామని చెప్పారు.

దేశంలో కావలసినంత కిరసనాయిలు నిల్వ

ఉన్నదని ఆలిండియా రేడియో ప్రసంగంలో కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవీయా హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 9

దేశంలో రక్షణకు, పౌర అవసరాలకు కూడా తగినంత పెట్రోలియం నిలువలు దేశంలో వున్నాయని, ఈ నిలువలు ఒక్క పట్టణాలలో కేగాక పల్లెలలోని అవసరాలనుకూడా తీర్చగలుగుతాయని కేంద్ర గనుల, ఇంధనాలశాఖ మంత్రి శ్రీ కె డి మాలవియా అన్నారు.

ఆలిండియా రేడియోలో నేటి రాత్రి శ్రీ మాలవీయా మాట్లాడుతూ ప్రజలు సాధ్యమైనంత తక్కువగా కిరసనాయిలు ఉపయోగించాలని అన్నారు వదంతులు పుట్టించే సమస్యలు "దేశం మనకున్న సమస్యలు పరిస్థితి సక్రమంగా వున్నది. సమస్యలు సరిగ్గా జరిపించేటందుకు ప్రభుత్వం సర్వాధికారాలు కృషి చేసుందని నేను హామీ ఇస్తున్నాను బ్లాక్ మార్కెటు జరగకుండా చినిమనుదారుల పొరపాట్లకు ఆవకాశం మార్కెటు విముదల ఏర్పాటులు చేస్తాం రాజధానిలోని పరిస్థితిమాడా మామూలు స్థితికి వస్తున్నది

దాదాపు నిల్వల కలవ ఏర్పడిన పరిస్థితులను ఎదుర్కొనేటందుకు ప్రభుత్వము అదనపు నిల్వలను విడుదల చేసింది.

కిరసనాయిలు ధర లీటర్ ఒక్కంటికి ముప్పయి నాలుగు పయా పైసలుగా నిర్ణయించబడింది కొద్దిరోజులుగానే కొత్త బుకింగులను తీసుకున్నాము "గత కొద్దిరోజులుగా జరిగిన అరెస్టులవలన ముందు ప్రభావం కనిపించింది. ఫ్యాక్టరీ కార్మికులు బ్లాక్ మార్కెటింగుకు, ఇతర అక్రమ వ్యాపారాలకు పాల్పడకుండా వ్యతిరేక, జేల్ రోకో కార్యక్రమాలు పాల్పడకపోతే కార్మికులు సహకరించుతారని ఆశిస్తున్నాము"

ప్రజలుగూడ, దేశం లో వున్న అత్యవసర పరిస్థితిని మనస్సులో వుంచుకొని సాధ్యమయినంత తక్కువగా కిరసనాయిలు ఉపయోగించుతు సహకరించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

మద్రాసులో సోవియట్ పురాతత్వ శాస్త్రజ్ఞుడు

మద్రాసు, డిసెంబరు 9

సోవియట్ యూనియన్‌కు చెందిన పురాతత్వ శాస్త్రజ్ఞులు వి ఆర్. కొపిలోవ్, జి యల్ డ్మిత్రీవ్ లు గత సాయంత్రం పూనాలుండి ఇక్కడకు వచ్చారు. వారిక్కడ యీ దు రోజులుంటారు.

ఇక్కడ వారు మహాబలిపురాన్ని, ప్రభుత్వ మ్యూజియాన్ని, రిక్షాస్టాండు, పట్టణంలో వున్న శాల్లు (పంథాయాలు) దర్శించుతారు

వారు డిసెంబరు 11వ తేదీన రైలులో హైదరాబాదుకు వెళ్ళనున్నారు.

కలకత్తా, బొంబాయిల్లోని చైనా కాన్సులేట్‌ల మూత

పెకింగ్, డిసెంబరు 9

కలకత్తా, బొంబాయి నగరాల్లోని తమ దౌత్య కార్యాలయాలను మూసివేసుకున్నట్లు చైనా ప్రభుత్వం భారత ప్రభుత్వానికి తెలియజేసింది ఈ దౌత్య కార్యాలయాల పనికి భారతప్రభుత్వం అంతరాయం కల్గించిందనీ, ఉభయ దేశాలమధ్య జరిగిన దౌత్యాల ఎంబాసులను భంగం కలిగించినందు చైనా ప్రభుత్వం ఆక్షేపణ చేసింది

భారత ప్రభుత్వం డిసెంబరు 8 వ తేదీన లూసా, పాంగ్‌లోని తమ దౌత్య కార్యాలయాలను మూసివేసుకుడానికి నిర్ణయించినట్లు తెలిపి, అదివిధంగా కలకత్తా, బొంబాయిల్లోని తమ కార్యాలయాలను చైనా మూసివేయవలసిందిగా కోరింది

డిసెంబరు 15వ తేదీన భారతదేశంలోని కాన్సులేట్ జనరల్‌ను మూసివేసినట్లు చైనా ప్రభుత్వం కలకత్తా, బొంబాయిల్లోని తమ కార్యాలయాలను చైనా మూసివేయవలసిందిగా కోరింది

ఈ విధంగా బర్మీయుల్ హోషీయార్ సింగ్‌దని చెప్పబడుతున్నది. ఆ తరువాత భారత ప్రభుత్వం 62వ దళానికి చెందిన వారిని అంటున్నారు.

తాన్ ఛియాంగ్ నదిపైన వున్న పుకుంగ్ బ్రిడ్జికి ఉత్తరంగా 20 మైళ్ళదూరంలో ఆకస్మిక భూకంపం చేశారట ఆకస్మికంగా ఉద్యోగం తెలిపే బోర్డు పెట్టారట.

భారతదేశ విర్లయానికి తాను తీవ్ర విచారం తెలియజేస్తూనే, ఉభయ దేశాల సంబంధాలను మరింత విషమింపజేయడానికి, ఉభయ దేశాల ప్రజల ప్రయోజనాలను భంగపరుస్తుందనికూడా చైనా ఈ సమాధాన పత్రంలో వాదించింది

చైనావారిచే భారత సైనికుని అంత్యక్రియలు

హాంకాంగ్, డిసెంబరు 9

భారత టిబెట్ సరిహద్దులో దిరాంగ్ జోంగ్, తాక్లుంగ్ జోంగ్ ప్రాంతంలో చేసిందిపట్టుకు కలవడ్డ ఒక భారత బ్రిగేడియర్ మృతదేహాన్ని చైనా సైన్యాలు భూస్థాపితం చేశాయని సదరు చైనా వార్తాసంస్థ నేడు తెలియజేసింది

ఈ బ్

డియర్ కృష్ణా,

అమ్మకు జ్వరం తీవ్రంగా వుంది. నిన్న టింటికి వెళ్ళితిని. అమ్మ నిన్ను చూడా లంటున్నది. వెంట నే పంపించమని నాన్నగారు కూడ చెప్పారు. నీవు త్వాంపుకు వెళ్ళినట్లు చెప్పితిని. తిరిగి రాగానే పంపిస్తానన్నాను. వెంటనే రావలెను.

"సత్యనారాయణ"

గుంటూరులో

14-12-62 శుక్రవారం

హజరత్ షాలే మస్తాన్ షావలియూగారి

ఉరుసు

ఉత్సవములు బహు వేడుకగా జరువబడును గాన ప్రజలెల్లరు రా ప్రార్థన.

ధర్మకర్త : రావి భావాజి మస్తాన్

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, డిసెంబరు 10

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసర్ వేడు అందజేసిన ఉత్పత్తి దారుల నుండి కొనుగోలు చేయు టోకు ధరలు. (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు, లేక 220½ పౌనులు:

ధాన్యం

వంబ్లు.	విజయవాడ	రు. 44-25
,,	కాకినాడ	42-48
అక్కుర్సు:	విజయవాడ	88-00
,,	తాడేపల్లిగూడెం	85-58
,,	కాకినాడ	86-51
,,	అమదాలవలస	41-33
సన్నకృష్ణ కాటుకలు:		
,,	తాడేపల్లిగూడెం	88-16
పన్నాలు:	అమదాలవలస	42-66
మొలగొలుకులు:	నెల్లూరు	44-12

మిల్లు బియ్యం

పన్నాలు	విజయవాడ	రు. 68-75
,,	అమదాలవలస	68-18

బంగారు, వెండి ధరలు

విజయవాడ, డిసెంబరు 10

[మధ్యాహ్నం 1 గంట]

మేలిమి పాట్లా 10 గ్రా.	రు. 110-00
నూనె 10 గ్రాములు	రు. 110-00
సరసు 8 గ్రాములు	రు. 90-00
వెండి 1 కిలోగ్రాం	రు. 210-00
వెండి 10 గ్రాములు	రు. 2-15

అక్కుర్సు:	విజయవాడ	58-25
,,	తాడేపల్లిగూడెం	58-11
,,	కాకినాడ	56-93
,,	అమదాలవలస	65-90
సన్నకృష్ణ కాటుకలు:		
,,	తాడేపల్లిగూడెం	62-84
వంబ్లు	కాకినాడ	69-82
,,	చిత్తూరు	77-78
మొలగొలుకులు:	నెల్లూరు	70-00

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 38-50
,,	నంద్యాల	62-50
,,	ఆదోని	68-75
,,	విజయనగరం	46-51
పప్పు	విజయవాడ	81-50
,,	నంద్యాల	83-75
,,	ఆదోని	82-00
,,	విజయనగరం	74-67
నూనె	విజయవాడ	170-00
,,	నంద్యాల	158-50
,,	ఆదోని	157-10
,,	విజయనగరం	153-56

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 45-00
,,	గుంటూరు	50-00
,,	అమదాలవలస	51-61
మినుములు:	విజయవాడ	69-00
,,	గుంటూరు	70-00
,,	అమదాలవలస	59-14
పెసలు	విజయవాడ	45-00
,,	గుంటూరు పల్లవి	
,,	,, పచ్చవి	44-00
,,	అమదాలవలస	48-00
శనగలు	విజయవాడ	45-00

జొన్నలు

అనంతపురం		
నంద్యాల		45-00

బియ్యం

మొదటిరకం, అనకాపల్లి		రు. 52-50
రూడవరకం అనకాపల్లి		48-10
మొదటిరకం, చిత్తూరు		68-00
రూడవరకం	,,	56-67

జీడిపప్పు

రాజోలులో:

	అమెరికన్ రకం	రు. 454-55
,,	దేశవాళీ	436-36
,,	బద్దలు	390-90
,,	ముక్కలు	809-10

మిర్చి

దేశవాళి గుంటూరులో:		రు. 815-00
జి. 2 రకం	,,	890-00
ఇన్డి జి. 2 రకం	,,	810-00

నెయ్యి

గుంటూరులో	రు. 510-00

"చిన్న దేశాలను బెదరించడం చైనా దురాక్రమణ ఆంతర్యం"

ఈవిషయాన్ని కొలంబో సమావేశం గమనించాలని శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబరు 9

భారత దేశంపై చైనా దురాక్రమణ గావించడంలో కేవలం భూభాగానికి సంబంధించిన కోర్కెలలో మాత్రమే కాదు; అంతకుమించిన చర్య గర్భితమై ఉంది. ఈ విషయాన్ని కొలంబోలో జరిగే తటస్థ రాజ్యాల సమావేశం గమనించాలని శ్రీ వి. కృష్ణమీనన్ చెప్పారు. హాస్తరంగా చైనా చర్య "చిన్న దేశాలను బెదరించి, భయపెట్టడం" అని ఆయన అన్నారు.

ఉత్తరబొంబాయిలో నేటిరాత్రి జరిగిన బహిరంగ సభలో శ్రీ మీనన్ ప్రసంగిస్తూ యింకా ఈవిధంగా చెప్పారు.

"భారతదేశం తన ప్రజల, తన వనరుల, తన దృఢ దీక్షల అండదండలతో చైనాను తిప్పికొడుతుంది. కాని, పెద్ద దేశము (చైనా) ఒక చిన్న దేశాన్ని ఎలా భయపెడుతూందో ఊహించండి. చైనా దురాక్రమణలో నిండుగా ఇమిడివున్న విషయంయిదే. ఈ సమస్యలో ఉన్న "ఈ అంశాన్ని కొలంబోలో జరిగే సమావేశం గుర్తిస్తుందని ఆశిస్తున్నాను."

చైనాతో యుద్ధం చేయడమంటే, భారతదేశం తనకోరకు యుద్ధాన్ని చేయడమే గాక, వివిధ దేశాలకుపైగా ఉండినలసిన అంతర్జాతీయ ప్రవర్తనా సూత్రాలకోసం కూడ పోరాడుతోందని ఆయనఅన్నారు.

చివరకు దురాక్రమణకు దారి తీసిన పరిస్థితులను శ్రీ కృష్ణ మీనన్ వివరిస్తూ ఈ విధంగా చెప్పారు:

"తన చర్యలవలన చైనా భారత దేశాన్ని మోసం చేయడమే గాక, సన్‌యట్ సేన్ వంటి మహా పురుషులు ఏర్పరచిన తన పురాతన సంప్రదాయాలను సహితం మోసం చేసింది."

సోషలిజం, తటస్థవిధానము నే రెండు విధానాలను భారతదేశం విడనాడలేక పోవడానికి కారణం ఏమంటే అవి భారతదేశాన్నింతవరకూ తెచ్చాయి. పై విధానాలు ఈ క్లిష్టసమయంలో భారతదేశానికి సహాయపడ్డాయి. భారతదేశం అవలంబించే విధానాలపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొడుతూ, భారతదేశాన్ని అగ్రదేశము దేశాలు బలపరుస్తున్నాయనీ, చైనాను బలపరిచేవి మూడు దేశాలు మాత్రమేనన్నారు.

శ్రీ మీనన్ ఇంకా ఇలా చెప్పారు:

"భారతదేశం తటస్థంగా నే ఉండవలసిన ఆవశ్యకతను, రెండు కూటములూ గుర్తించాయి; ఎందుకల్లనంటే, మన్నను విస్తరించ జేయాలనే తలంపుతో రెండు కూటాలూ లేవు.

చైనా ప్రతిపాదనల నిరాకరణ

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలను తిరస్కరిస్తూ శ్రీ మీనన్ ఈ విధంగా అన్నారు.

"చైనాతో భారతదేశం కనీసం మాట్లాడాలి అన్న ఆలోచనకైనా, చైనా భారత భూభాగంనుండి చైనా సైన్యాలు ఉపసంహరింపబడటమే గాక, అన్ని రూపాల చైనా అధికారయుతాడా ఉపసంహరింపబడాలి"

ప్రధాని నెహ్రూ వెనక ప్రజలందరూ నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో ప్రధాని నెహ్రూను బలహీనపరిచే ఏ చర్యఅయినా సరే, దేశానికి హానికలుగచేస్తుంది. మనప్రధాని నెహ్రూ "ప్రజాభిమానం ద్వారా" దేశాన్ని పరిపాలిస్తున్నాడని చైనా గుర్తించేటట్లు చేయాలన్నారు.

"చైనా దురాక్రమణను ఖండించండి"

కొలంబో సమావేశంలో పాల్గొనే దేశాలకు భారత దేశ శాంతి సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 9

చైనా భారత దేశంపై నిష్కారణంగా జరిపిన దురాక్రమణను ఖండించి ధర్మాన్ని, శాంతిని ఎలుగెత్తి బలపరచవలసిందిగా కొలంబో సమావేశంలో పాల్గొంటున్న తటస్థదేశాల ప్రతినిధివర్గాలకు అఖిల భారత శాంతి సమితి నేడు విజ్ఞప్తి చేసింది

ఈ ప్రతినిధివర్గాల అధిపతులకు శాంతి సమితి జాతీయ కమిటీ అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడూ అయిన దివాన్ చమన్‌లాల్ టెలిగ్రామ్ సందేశం పంపారు అందులో ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"[illegible] దురాక్రమణచర్య ప్రారంభమయిన [illegible] సెప్టెంబరు 8 తేదీనాటి స్థానాలకు చైనా తన సైన్యాలను ఉపసంహరించుకోవటమేగాక, కొలంబో సమావేశంలో పాల్గొంటున్న తటస్థ దేశాల ప్రతినిధి వర్గాలు కట్టిగా కోరాలి. ఇందుకై అవి తమ పలుకుబడిని ఉపయోగించాలి. ఈ విధంగా చైనా సైన్యాలు ఉపసంహరింపబడితే, ఉభయ దేశాల మధ్య సంభాషణలు జరగడానికి అవసరమయిన పరిస్థితులు ఏర్పడతాయి. 1960 సెప్టెంబరుకు ముందు తాము ఆక్రమించుకొన్న భారత భూభాగాలకే కాక, ప్రస్తుత దురాక్రమణ వల్ల తాము ఆక్రమించుకొన్న భూభాగాలను అక్కడ పెట్టుకొనే మరతు పెనే తాము సంప్రదింపులు జరపలనని చైనా చెప్పడం అన్యాయమూ, అనుచితమూ సంప్రదింపులు ప్రారంభం కావాలంటే తమ మరతులకు భారతదేశం ఒప్పుకోవాలని చైనా ప్రభుత్వం చెప్పడం, భారతదేశం ఇందుకు అంగీకరించకపోతే, మళ్ళీ యుద్ధం ప్రారంభ మవుతుందని బెదిరించడం ద్వారా, భారతదేశంపై తాము సాధించిన తాత్కాలిక విజయాలను అవకాశంగా చేసుకొని ఈ మరతులను భారత దేశంపై రుద్దడానికి ప్రభుత్వానికి తరదనీ, ఇది పూర్తిగా బాధ్యతా రహితమైనది అనీ మీరు అంగీకరిస్తారని నా విశ్వాసం.

పొట్టి శ్రీరాములు వర్ధంతి వక్తృత్వ పోటీలు

నర్సారావుపేట, డిసెంబరు 10

పొట్టి శ్రీరాములు వర్ధంతి వార్షిక స్మారకోత్సవం సందర్భంగా ఈ నెల 15 న ఇక్కడ యస్. యస్. యస్. కాలేజీలో వక్తృత్వ పోటీలు జరగుతాయని పొట్టి శ్రీరాములు స్మారకనిధి కార్యదర్శి తెలియజేస్తున్నారు.

పోటీ 15 న మధ్యాహ్నం 3-30 గం. లకు ప్రారంభ మౌతుందని, ఈ పోటీలో రాష్ట్రంలో గల అన్ని కళాశాలల పోస్టుగాన వచ్చని, పోటీలో పాల్గొన దలచినవారు ఈ నెల 12 కల్లా కార్యదర్శికి దరఖాస్తులు పంపుకోవాలని వారి ప్రకటనలో తెలియ జేశారు.

పోటీదారులకు ఉచిత భోజనసౌకర్యాలు కలిగించబడతాయని, మూడో తరగతి రేటుపై ఒకవైపు రైలుప్రయాణపుఖర్చు కమిటీ భరించుకొంటుందని, మొదటి బహుమతికింద బంగారుమెడల్ బహూకరించబడుతుందని కూడా వారి ప్రకటనలో చెప్పారు.

చైనాతో సంప్రతింపులు

పనికిరావని రాజాజీ

మధురై, డిసెంబరు 9

బలంమీద క్యదపరిస్థితిలోనున్న చైనాతో భారతదేశం సంప్రతింపులకు దిగరాదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి తేడిక్కడ విద్యార్థిసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"ఇప్పుడుగనక మనం చైనాతో సంప్రతి సేయనం నష్టపోతాం. ప్రపంచంలో భారతదేశం తన నైతిక బలాన్ని పోగొట్టుకోవడమే గాక తన ఆత్మ విశ్వాసాన్ని కూడా కోల్పోతుంది."

చైనావారు ఖాళీ చేసిన ప్రాంతాలను గురించి ఏమి చేయాలో భారతోద్యోగులు చైనా వారితో చర్చలు జరుపుతున్నారని ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటన తనకు విస్మయం కల్గించిందని ఆయన అన్నారు.

చైనా వారు తమ యుద్ధ విరమణ ప్రతిపాదన వలన శాంతిని సాధించాలని ప్రయత్నించారు. యుద్ధ విరమణ శాంతి కాదు. చైనా వారితో భారతదేశం సంప్రతింపులు సాగించడమంటే "అసలు శాంతి అని మనం ఒప్పుకున్నట్లే" అవుతుంది.

చైనా వారు ఖాళీ చేసిన ప్రాంతాలను ఏం చేయాలనేది సైనిక వ్యూహ మాత్రమే నిర్ణయించాలి.

"మనం చైనావారి సలహాపై ఆధారపడగూడదు ఈ విధంగా మనం చైనా వారితో సంప్రతింపులాలం"

పంటలు హెచ్చుగా పండించి దేశరక్షణకు తోడ్పడండి

రైతాంగానికి ప్రదేశ్ రైతుసంఘకార్యవర్గం పిలుపు

హైదరాబాద్, డిసెంబరు 10

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 4, 5 తేదీలలో ఇక్కడ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, (యం. యల్. ఏ) గారి అధ్యక్షతన సమావేశమై చైనా దురాక్రమణ, దేశరక్షణ, అధికోత్పత్తి, అదనపుభూమి శిస్తు సవరణబిల్లు, గుల్జారీలాల్ నందా రిపోర్టు మున్నగు విషయాలపై కొన్ని తీర్మానాలు చేసింది.

సమావేశానికి కార్యదర్శులు శ్రీ కె. యల్. నరసింహారావు, శ్రీ పల్లంకి విశ్వేశ్వరరావు, శ్రీ అయిల్ల రామనంద్రారెడ్డి, శ్రీ డి. సీతారామయ్య, శ్రీ కె. గోవిందరావు, ప్రదేశ్ రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. వి. కృష్ణారావు మున్నగు ప్రముఖులు హాజరయ్యారు.

కార్యదర్శి శ్రీ కృష్ణారావుగారు గత సమావేశం నాటినుండి చేపట్టవలసిన సంస్థ కార్యక్రమాలను సమీక్షించారు.

చైనా యుద్ధం పన్నాగంతోనే దురాక్రమణ చేసిందనీ, సెప్టెంబరు 8 స్థావరాలకు ఉపసంహరించుకొంటే నే చైనా తో చర్చలు ప్రారంభించాలనీ తీర్మానం చేశారు. ఈ సమస్యపై ప్రధాని శ్రీ నెహ్రూ పార్లమెంటు సమక్షంలో, ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిలో రైతాంగం ఆహారధాన్యాలలో అధికోత్పత్తి సాధించడానికి, రక్షణచర్యలు బలపర్తగం చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆహార ధాన్యాల అధికోత్పత్తికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం యివ్వాలని సూచించారు.

సమావేశంవారు అదనపు భూమి శిస్తు సవరణ బిల్లుపై మరొక తీర్మానం చేస్తూ, ప్రస్తుత అత్యవసర పరిస్థితి అంతమయ్యేదాకా మూలదట్టాన్ని అమలు జరపరాదనీ, ఏడాదికి పది, పదిహేను కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశం వున్నందువల్ల ఆ పథకాన్ని ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా అక్షరాస్యులు అధికమయ్యేటట్లయితే, అత్యవసర పరిస్థితి అంతమయ్యేదాకా ప్రస్తుత భూమిశిస్తుపై వృద్ధి క్రమానుగతంగా సర్ ఛార్జి విధించవచ్చునని సూచించారు.

గుల్జారీలాల్ కమిషన్ రిపోర్టుపై తీర్మానిస్తూ, జాతీయ అత్యవసరపరిస్థితి దృష్ట్యా ఈ నివేదిక పరిశీలనను వాయిదా వేయాలనీ, మూడో ప్రణాళికలో చేర్చబడ్డ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించడానికి ఆయా రాష్ట్రాలకు అనుమతి నివ్వాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాస్త్రి ముఖ్యమంత్రి తీసుకొన్న నైతిక నిష్ఠను ప్రశంసించారు. ముఖ్యమంత్రి చేసిన సమరంజనయోగ్యమయిన అయిన ఈ సూచనను ఆమోదించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

భారత రక్షణచట్టం కింద అరెస్టు చేయబడిన కమ్యూనిస్టు నాయకులను తక్షణం విడుదల చేయాల్సిందిగా మరొక తీర్మానంలో కోరారు.

ఇథియోపియాలోని భారతీయ సైన్యరక్షణనిధికి 15 వేల పౌనులు పంపించారు.

* * *

రక్షణ దళాలలో నాగాలను చేర్చుకొనేందుకు నాగాలాండులో ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రకటన

విజయవాడ-2, రామానగరం ఆంధ్రరత్న రోడ్డులో ఈశ్వరమహాలు వద్ద మా తాలూకు డాబాలు మూడున్నూ కొత్తగా తయారుకాబడి యున్నవి. వాటిలో రెండుమాత్రము ఖరీదుకు అమ్మబడును. కావలసినవారు వెంటనే వచ్చి యీ డాబాలు వద్ద వివరములు తెలుసుకోగలరు.

అత్తిలూరి శ్రీకృష్ణమూర్తి

బరాబతి రాఫిల్

(ఒరిస్సా ప్రభుత్వం వారిచే అనుమతించబడినది)

శ్రీ ప్రహ్లాద్ బిశ్వాల్ నిన్నటి వరకు కలకత్తాలోని బెంగాల్ పాటరీస్‌లో ఒక ప్యాకరు మాత్రమే కాని 29-11 62 వ తేదీన కలకత్తాలోని ఈడెన్ గార్డన్స్‌లో జరిగిన ఉత్సవంలో పశ్చిమ బెంగాల్ మంత్రివర్యులు శ్రీ టరున్ కనితి ఘోష్ వారి ద్వారా మా 3 వ బరాబతి రాఫిల్ (సెప్టెంబరు 1962) యొక్క మొదటి బహుమతి రు. 100000/- లను స్వీకరించిన నాటినుండి ఒక లక్షాధికారి.

ఒక టికెట్ చందా రు. 1/- మాత్రమే

మా ప్రస్తుత రాఫిల్ యొక్క గ్యారంటీ మొదటి బహుమతిరు 1,10 000/- లను గెల్చుపొందటానికి యీ అవకాశమును వుపయోగించుకొనండి మరియు అదే సమయంలో (1) బరాబతి స్టేడియం నిర్మాణమునకు (11) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటివారికి మరియు (iii) జాతీయ రక్షణనిధికి సహాయపడండి

మా మొదటి వంతుగా అప్పుడే రు 22,500/ లు జాతీయ రక్షణనిధికి విరాళమివ్వడమైనది.

ముగింపు తేదీ (అధికముగా 10-1-1963 పొడిగించబడదు)
డ్రా తేదీ 10—2—1963

ఒక టికెట్ చందా రు 1/- 18 టికెట్లు గల ఒక ఫారం రు. 12/-

ఆజ్ఞపై కార్యదర్శి

బరాబతి రాఫిల్ కమిటీ, కటక్ - 5

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి:	పాతవి.
విజయవాడ:	రు 175-00	205-00
పాలకొల్లు	160-00	205-00
రాజమండ్రి	150-00	200-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 151-12
	కాన్యాలు	రు 153-37
కడపలో.	కొమ్ములు	132-00
	దుంపలు	122-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	రు 58-95
	రెండవరకం	53-59
	మూడవరకం	45-58
అమదాలవలసలో	మొదటిరకం	56-00
	రెండవరకం	48-00
	మూడవరకం	41-66

నిజామాబాద్ జిల్లాలో రెండో పంటకు నీటిసప్లయి

ప్రభుత్వానికి జిల్లారైతుసంఘం, కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శుల విజ్ఞప్తి

నిజామాబాద్, డిసెంబరు 10

దేశరక్షణకు షీలో భాగంగా అధికోత్పత్తి సాధించేందుకు నిజామాబాద్ జిల్లాలో రెండో పంటకు నీటి సప్లయి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, నిజామాబాద్ జిల్లా రైతు సంఘం, కమ్యూనిస్టుపార్టీల కార్యదర్శులు శ్రీ జి. నరసారెడ్డి, శ్రీ కె. వెంకటేశ్వర్లుగార్లు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

ప్రస్తుత జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా దేశంలో వ్యవసాయరంగంలో పంటలు హెచ్చుగా పండించడం అవసరమనీ, నీటిపారుదలం ఎక్కువగా ఉన్న ప్రాంతాలు ఇందుకు పూనుకోవలసిన అవసరం ఎంతో వున్నదనీ వారు ఆ ప్రకటనలో చెప్పారు దేశరక్షణకు అధికంగా పంటలు పండించాలని ఇటీవల కేంద్రఆహారవ్యవసాయమంత్రి చేసిన ప్రకటనను ఇందులో ఉటంకిస్తూ ఈ జిల్లా రైతాంగం అధికోత్పత్తిని సాధించి, దేశరక్షణకు తోడ్పడాలని దీక్షవహించిందన్నారు.

ఈ సంవత్సరం జిల్లాలో వర్షాల పరిస్థితి మెరుగుగా వున్నందువల్ల నిజాంసాగర్‌లో నీరు పుష్కలంగా నిల్వ వుండనీ, అందువల్ల జిల్లాలో రెండో పంటకు ప్రభుత్వం నీరు సరఫరా చేయాలని ఈ ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జాతీయ రక్షణ కార్మికుల సంఘం తీర్మానాలు

బొంబాయి డిసెంబరు 9

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనను నిరాకరించాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ, జాతీయరక్షణకై ఏర్పడిన కార్మికుల సంఘం తీర్మానించింది

ఇంకా ఈ దిగువ తీర్మానాలు కావింపబడ్డాయి:

భారతి భూభాగాన్నుండి ఆఖరు సైనికుడు తిరిగివెళ్ళేవరకూ కార్మికవర్గం పోరాటం సాగించాలి.

చైనాతో సాగిస్తున్న యుద్ధానికి కలరాజకీయ, సైనిక లక్ష్యాలతోపాటు, సాంఘిక లక్ష్యాలనుకూడ వివరించాలని ప్రభుత్వాన్ని కోరుతూంది.

ధోవడికేసేటి, సాంఘిక, ఆర్థిక అసమానతలు తొలగిన సమాజస్థాపన, ఈ యుద్ధంలో జయాన్ని సాధించుటకు 'మంచిమార్గం"

జాతీయరక్షణనిధికి ధనికుల నుండి, ముఖ్యంగా పారిశ్రామికుల వద్దనుండి వసూళ్ళు ప్రోత్సాహంపట్ల సమావేశం తన అసంతృప్తిని వెలిబుచ్చుతోంది. పారిశ్రామికులు ఇంతవరకు యిచ్చిన రక్షణనిధులు తమ స్వంత ఆదాయాల నుండి కాదనీ, వారి కంపెనీల ఆదాయం నుండే ఇవ్వగలరు కనుక, పారిశ్రామిక వేత్తలు వ్యక్తిగతంగా మరింత ఎక్కువ త్యాగాలు చేయాలని కోరారు.

డెహ్రాడూన్ సైనిక అకాడమీ కొత్తపతాక

న్యూఢిల్లీ, డిసెంబరు 9

డెహ్రాడూన్ సైనిక అకాడమి 13 వ వార్షికోత్సవ సందర్భంలో రేపు రాష్ట్రపతి రాధాకృష్ణ అకాడమికి కొత్త పతాకము బహూకరిస్తారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి సైనిక వందనం స్వీకరిస్తారు. 80, 81 వ మూడవ కాడెట్ కోర్సు శిక్షణ, 15,16 జాతీయ కాడెట్ కోర్ శిక్షణ, 16,17 వ సాంకేతిక పట్టభద్రులు, ఆఫీసర్ల దళాల శిక్షణ జయప్రదంగా ముగిసిన సందర్భంలో సైనిక విందు ఏర్పాటు చేశారు.

ఈ సంవత్సరం 850 మంది కాడెట్లకు శిక్షణ పూర్తి అయింది ఒక్కసారిగా ఇంతమంది కాడెట్లకు సైనిక శిక్షణ అకాడమీలో ఇవ్వలేదు

భారతి పరిణామంపై చైనా దండయాత్రకు పూనుకొన్నందువల్ల, పిచ్చి సంవత్సరంనుండి కాడెట్లకు స్వల్పకాలిక శిక్షణ ఇచ్చే కార్యక్రమం అకాడమీలో ప్రారంభమవుతుంది.

టినోపాల్ యిచ్చే మెరుగు

మీ దుస్తులకు టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టండి— కళ్లు మిరుమిట్లు కొలిపే అదనపు తెల్లదనం ఒక్క టినోపాల్ మాత్రమే మీ తెల్లని దుస్తులను నిజంగా తళతళలాడేలా చేస్తుంది.

ఇంకా, టినోపాల్ ఎంతో పొదుపు కూడ.

టినోపాల్ యిచ్చే మెరుగును పెట్టుకొనుటకు మీకు కాలము లేక డబ్బు ఏమీ ఎక్కువ అవ్వ కాదు టి చెంచాలో నాలుగోవంతు టినోపాల్ ఒక్క బార్మీదు దుస్తులను తెల్లగా చేస్తుంది.

జ్ఞాపకముంచుకోండి—
కొంచెము
టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయుము

టినోపాల్ ఇ. ఆర్. గెయిగి, ఎస్. పి. ఎల్, స్విట్జర్లాండ్ వారి రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కు.

తయారీదారులు:
సుహృద్ గైగి లిమిటెడ్ బసెల్ వారి, బాసెల్
పోలండ్ స్టిజ్మాండ్:
సుహృద్ గైగి ట్రేడింగ్ లిమిటెడ్ పోస్టు బాక్సు 965, బొంబాయి-1 బి ఆర్

పరీక్షగదిలో పరిశుభ్రంగా వుండండి! సైకిలుతో స్నానంవల్ల తళతళతో వస్తాంగి వుండి! జ్ఞాపకముంచుకోండి, స్నానం చేయునప్పుడు సైకిలుతో మరికొంగం క్రీములను కడిగివేయును — ఎంతో ఆరోగ్యకరమైన గాలిపట్టు! దీన, సైకిలుతో కటుంబంలో అందరి తీవ్రం ఆరోగ్యకరం.

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది!



LIFEBUOY

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

సంపాదకవర్గం: కాళ్లగర్ల రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరి బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య, విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున పబ్లిషర్, ప్రి ఆర్ అండ్ పబ్లిషర్ కాళ్లగర్ల రాజగోపాలరావు, స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్సు, విజయవాడ - 4.